# సకల ప్రాణికోటి సేవయే మాధవ్ సేవ..!

## (29 జూలై "అంతర్జాతీయ పులుల దినం" సందర్భంగా)

నివాసయోగ్య భూగ్రహానికే అందాల విందులు జీవరాశులు. వృక్ష సంపద హరిత ఆవరణాన్ని సృష్టిస్తే అదే హరిత అడవుల్లో జంతుజాలం తమ ఆవాసాలను ఏర్పరచుకొని జీవ వైవిధ్యతను నెలకొల్పి మానవాళి మనుగడకు మార్గాలు వేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 8.7 మిలియన్ల జంతు జాతులు ఉండగా, మరో 7.5 మిలియన్ల జంతు జాతులను నిర్ధారించాల్సి ఉందని విశ్లేషణలు వెల్లడిస్తున్నాయి. అదే క్రమంలో భూగ్రహంపై 3.8 లక్షల వృక్షజాతులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ధరణిపై నివసిస్తున్న వివిధ జంతు జాతుల మనుగడతోనే మానవాళి భవిష్యత్తు ఆధారపడి ఉంటున్నది. జంతువులు మానవ జాతికి ఆహారంగా, వ్యవసాయ పనులకు సహకరించే ప్రాణులుగా, శారీరక మానసిక ఆరోగ్య ప్రదాతలుగా, సాదు జీవులే కుటుంబ సభ్యులుగా ఆదాయాన్ని ఇచ్చేవిగా, వస్త్రాల తయారీలో ముడి సరుకులుగా, రవాణా యానకంగా, ఔషధాలుగా, ఆటలకు తోడుగా, పాలు/గుడ్లు/మాంసం/పోషకాల నిధులుగా అనేక అత్యంత ప్రధాన ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. అడవుల్లో మృగ రాజులుగా పేరొందిన జంతువుల్లో సింహాలు, పులులు రోజు రోజుకు అంతరించే స్థాయికి చేరుకోవడం విచారకరంగా తోస్తున్నది.

### పులుల సంరక్షణ చర్యల ప్రారంభం:

పులుల సంఖ్య అధికంగా ఉన్న 13 ప్రపంచ దేశాలు (ఇండియా, బంగ్లాదేశ్, భూటాన్, కాంబోడియా, చైనా, ఇండోనేషియా, లావొ పిడిఆర్, మలేషియా, మియాన్మార్, నేపాల్, రష్యా, థాయిలాండ్, వియత్నాం) నవంబర్ 2010లో సేయింట్ పీటర్స్‌బర్గ్, రష్యా సమావేశంలో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 29 జూలైన 'అంతర్జాతీయ పులుల దినం (ఇంటర్నేషనల్/గ్లోబల్ టైగర్స్ డే)' నిర్వహిస్తూ 2022 నాటికి వాటి సంఖ్యను రెట్టింపు చేయాలని నిర్ణయించి అవసర చర్యలు చేపట్టడం జరిగింది. పులుల సంఖ్యను పెంచడం మన కోసం, మన ప్రకృతి కోసమని మనందరం తెలుసుకోవాలి. ఆసియా, ఆఫ్రికా అడవుల్లో అధికంగా కనిపించేలా పులులు గత 150 ఏండ్లలో 5 శాతం వరకు మాత్రమే సంరక్షించబడి మనుగడ సాగిస్తున్నాయి. పులులను వేటాడి చంపడం, అడవులను నరికి వేయడం లాంటి చర్యలతో పులుల సంఖ్య తగ్గుతూ వస్తున్నట్లు తేల్చారు. జీవ వ్యవస్థ కాపాడే ఆహార శృంఖలంలో పులుల పాత్ర ప్రధానమని గుర్తించాలి. పులుల వంటి వన్య మృగాలకు అనువైన అడవులు 7 శాతం వరకు మాత్రమే నేడు మిగిలి ఉండడం కొంత భయాన్ని కలిగిస్తున్నది. ప్రపంచంలోనే 70 – 80 శాతం వరకు పులులు మన భారత దేశంలోనే నివసిస్తున్నాయి.

### భారతంలో పులి రాజులు:

ప్రపంచవ్యాప్తంగా 2010లో 3,159 పులుల జనాభా ఉండగా 2016 నాటికి వాటి సంఖ్య 3,890 వరకు చేరడం గమనించారు. 2022 నాటికే ప్రపంచ అభయారణ్యాల్లో 6000 వేలకు పైగా పులుల సంఖ్యను పెంచడానికి పలు చర్యలు చేపట్టినప్పటికీ 4000ల వరకు మాత్రమే పులులు స్వేచ్ఛగా సంచరించడం చూస్తున్నాం. దొంగచాటుగా ఇతర జంతువులను వేటాడగల పులులు నేడు అడవుల్లో కన్న మానవ గుప్పిట్లోనే అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది. నేడు భారత దేశవ్యాప్తంగా 3000ల వరకు పులులు ఉన్నట్లు అంచనా. మానవ హస్త రేఖల వలె పులుల చర్మంపై ప్రత్యేక చారలు కనిపిస్తాయి. తెలుపు వర్ణం కలిగిన అందమైన పులులు ఇండియా, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్లలో కనిపిస్తాయి. పులుల్లో బెంగాల్ టైగర్, సైబేరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, ఇండోచైనీస్ టైగర్, సుమత్రన్ టైగర్, మలయన్ టైగర్, జవన్ టైగర్, బాలి టైగర్, కాస్పియన్ టైగర్ అనబడే 9 రకాల జాతులు గుర్తించినప్పటికీ వాటిలో 3 జాతులు అందరించడం ఇప్పటికే జరిగిపోయింది. పులుల గర్జనలతో అవి వేటాడే జంతువులు భయపడి సులభంగా ఆహారంగా దొరికి పోవడం గమనించారు.

### పులుల జనాభా పరిరక్షణ చర్యలు:

వన్య మృగాల్లో ముఖ్యంగా పులి రాజులను సంరక్షించడానికి, వాటి ప్రయోజనం గూర్చి ప్రజలకు అవగాహన కల్పించటానికి, వాటి ఆవాసాలైన అడవులను రక్షించాల్సిన అవసరాన్ని వివరించడానికి ప్రతి ఏట 29 జూలైన "అంతర్జాతీయ పులుల దినం(వరల్డ్ టైగర్స్ డే)" పాటించుట జరుగుతున్నది. పులుల్లో పలు రకాలైన జాతులు ఉన్నాయి. వీటిలో కొన్ని జాతులు అంతరించడం, మరి కొన్ని అంతరించే అంచులకు చేరడం విచారకరం. స్వార్థ వేటగాళ్ల చేతుల్లో ప్రాణాలు కోల్పోతున్న వన్య ప్రాణులను రక్షించడంతో పాటు వాటికి చక్కటి అడవులను నెలకొల్పడం, పులుల అభయారణ్యాలను ఏర్పాటు చేసే ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా జరగాలి. అటవీ శాఖ, పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రజాధరణ కలిగిన ప్రముఖులు, ప్రభుత్వ యంత్రాంగం లాంటి సంస్థలు సమన్వయంతో పని చేస్తేనే పులులతో పాటు ఇతర జంతువుల సంరక్షణ, జీవ సమతుల్యత నెలకొంటుందని తెలుసుకోవాలి.

### 1973లో భారత ప్రభుత్వ టైగర్ ప్రాజెక్ట్:

పులుల సంరక్షణకు భారత ప్రభుత్వం 1973లోనే 'ప్రాజెక్టు టైగర్' రూపంలో నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీని ప్రవేశపెట్టింది. పులుల సంరక్షణలో భాగంగా నేడు భారత దేశవ్యాప్తంగా 54 టైగర్ రిజర్వ్‌లు ఏర్పాటు అయ్యాయి. మన దేశంలోనే 3,296 ఘనపు కిలోమీటర్లు గల అతి పెద్ద వైశాల్యంతో ఉన్న నాగార్జున సాగర్ శ్రీశైలం (ఏపి)తో పాటు అమ్రాబాద్ (2166 ఘ.కిమీల కోర్ ఏరియా), కవాల్ టైగర్ (తెలంగాణ) రిజర్వ్‌లు మన తెలుగు రాష్ట్రాల్లోనే ఉన్నాయి. మన దేశంలోని ఎంపీలో 526, కర్నాటకలో 524, ఉత్తరాఖండ్‌లో 442, తమిళనాడులో 229, మహారాష్ట్రలో 190, అస్సాంలో 167, కేరళలో 136, యూపీలో 117 పులులు ఉన్నట్లు అంచనా వేశారు. ఇండియాలో 2006 నాటికి 1,411 పులులు ఉండగా, 2018 నాటికి వాటి జనాభా 2967 వరకు నమోదు అయ్యింది.

ప్రపంచ దేశాలు జీవ వైవిధ్యాన్ని కాపాడడానికి అన్ని రకాలైన జీవరాశులను అంతరించకుండా కాపాడుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నదని గమనించాలి. జీవవైవిధ్యానికి ముప్పు వాటిల్లినపుడు మానవ మనుగడ, భూమి నివాసయోగ్యతలు కూడా సంక్షోభంలో పడతాయని తెలుసుకోవాలి. "సకల ప్రాణికోటి సేవయే మాధవ్ సేవ" అని నమ్మి పులి రాజులను స్వేచ్ఛగా వాటి ఆవాసాల్లో బతకనిద్దాం, మన మనుగడకు పునాదులు వేసుకుందాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ములుగు జిల్లాలో ముంచెత్తిన జంపన్నవాగు ఉధృతితో ఏటూరు నాగారం మండలం కొండాయి, మల్యాల గ్రామాలు



ములుగు , జులై 27: (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లాలో జంపన్నవాగు ఉధృతితో ఏటూరునాగారం మండలం కొండాయి, మల్యాల గ్రామాలను వాగు ముంచెత్తగా ఈరోజు వరద బాధితులను పరామర్శించడానికి రెడ్కో చైర్మన్ స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డిగారు, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి గారు,,రైతు బంధు జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య గార్లతో కలసి వరద బాధితులను పునరావసతులకు వెళ్లాలని సూచించారు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేసిన సీనియర్ నాయకులు మంగపేట మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ సర్పంచ్,ములుగు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న అభ్యర్థి కుడుముల లక్ష్మీనారాయణ అలాగే .. వాగులో ఏడుగురు గల్లంతయ్యారు. నలుగురి మృతదేహాలు లభ్యం కాగా, మరో ముగ్గురి కోసం హెలికాప్టర్ సాయంతో గాలిస్తున్నారు , అ మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సీనియర్ నాయకులు మంగపేట మండల పార్టీ అధ్యక్షులు.మాజీ ఎంపీటీసీ సర్పంచ్ కుడుముల లక్ష్మి నారాయణ ఏటూరునాగారం మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్,మంగపేట మండల ఇంచార్జ్ తుమ్మ మల్లారెడ్డి,జిల్లా వైనార్టీ అధ్యక్షులు కాజా పాషా, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ వలియాబి, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవ రెడ్డి, ఎంపీటీసీ అల్లి శ్రీను, ఏటూరునాగారం సర్పంచ్ ఈసం రామ్మూర్తి , మాజీ మండల పార్టీ అధ్యక్షులు కునూరు మహేష్, ఖంఅూ చైర్మన్ కునూరు అశోక్, మేడారం డైరెక్టర్ సప్పిడి రాం నర్సయ్య,ఏటూరునాగారం మండల ప్రధాన కార్యదర్శి సర్దార్ పాషా, తాడ్వాయి మండల పార్టీ దండగుల మల్లయ్య, చిట్టిమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, మాధురి రామయ్య, కాళ్ళ రామకృష్ణ, దొడ్ల గ్రామ కమిటీ అధ్యక్షులు పాయం రాకేష్,షాపెల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మాధరి రాంబాబు, మండలంలో ఎంపీటీసీలు సర్పంచులు మరియు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పంట నీట మునిగి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ ...



ములుగు , జులై 27: (నేటినిజం ప్రతినిధి): ఈ రోజున ములుగు జిల్లా, ములుగు మండల సర్వాపురం, అంకన్న గూడెం, పెగడపల్లి, లాలయ్యగూడెం, జగ్గన్నగూడెం గ్రామాల్లో ములుగు మండల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా ఆధ్వర్యంలో వరదల వల్ల నీట మునిగిన పంటపొలాలు పర్యటన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి కిసాన్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ సందర్శించి సుమారుగా నాలుగు వందలకు పైగా ఎకరాలు ఇటీవల విస్తారంగా కురిసిన భారీ వర్షాలకు వరదల్లో మునిగి కొట్టుకుపోయాయి అని ముఖ్యంగా వరి మరియు మిర్చి పంటల రైతులు విపరీతంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేస్తూ, వరదల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి 50000/- రూపాయల నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి కురిసిన భారీ వర్షాల వల్ల సర్వాపురం, అంకన్న గూడెం, పెగడపల్లి, లాలయ్యగూడెం, జగ్గన్నగూడెం గ్రామాల ప్రజల పంట పొలాలు పూర్తిగా నీట మునిగిపోయాయి అని అన్నారు. అదే విధంగా గత కొద్దిరోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ములుగు జిల్లాలోని చాలా గ్రామాలలోని పంట పొలాలు నీట మునిగి పోయాయి అని దాని వల్ల రైతాంగం చాలా నష్టపోయింది అని వెంటనే ములుగు జిల్లాలో అన్ని గ్రామాల్లో జిల్లా అధికారులు మరియు మండల అధికారులతో సర్వే చేసి పూర్తి నివేదిక ప్రభుత్వానికి పంపి నీట మునిగిన పంట పొలాల రైతులకు తగు నష్ట పరిహారం ఇప్పించాలి అని కోరారు. ఇప్పటికె తెరాస ప్రభుత్వంపై గత ఏడూ సంవత్సరాల నుండి అతివృష్టికి, అనావృష్టికి కానీ ఎటువంటి నష్ట పరిహారం రైతులకు చెల్లించలేదని హైకోర్టు మొట్టికాయలు వేసిందని అన్నారు. అయిన కేసీఆర్

రైతే దేశానికి వెన్నెముక అని అంటారు కానీ అదే రైతు కష్టంలో ఉన్నప్పుడు మాత్రం ఆదుకోవడానికి కూడా ప్రయత్నించట్లేదని వాపోయారు. ఇప్పటికైనా కేసీఆర్ గారు మోసపూరిత వాగ్దానాలు చేయకుండా వరదల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అని అన్నారు. అలాగే గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించేదాక మా పోరాటాలు ఆగవు అని, రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, కిసాన్ సెల్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామకృష్ణా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి దేవేందర్ రావు, మండల ఉపాధ్యక్షులు గుండెబోయిన మహేందర్, రాయినిగూడెం చీడబోయిన స్వామి, మండల కార్యదర్శి రవీందర్ రావు, తిరుపతి, కిసాన్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జాజా బాబు రావు, గైకాడ అశోక్, జాజ రాజు, పంజల తిరుపతయ్య, విజయ్, నారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# వర్షాలపై ముందుచూపులేని ప్రభుత్వం

## -ప్రజల ప్రాణాలతో చెలగాటం : బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్




హైదరాబాద్ జూలై 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );వర్షాల పై ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బందుల కు గురికావలసి వచ్చిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనస భ్యులు ప్రభాకర్ విమర్శించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతున్న ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్రం మొత్తం అతలాకుతలం అవుతుందని, ప్రజలు ఈ వర్షాలకు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. గతంలో ఇంతకంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యిందని అయినా ఈ ప్రభుత్వం ముందుచూపు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా రాష్ట్ర ప్రజల ప్రాణాలతొ ఆడుకుంటుందని గత 9 సంవత్సాలుగా మున్సిపల్ మంత్రులుగా ఈ తండ్రీ కొడుకులు ఉన్నారు.ఒక పక్క ప్రజలు వర్షాలు వరదలతో అష్టకష్టాలు పడుతుంటే కార్యకర్తలు కొడుకు జన్మదిన వేడుకలు అట్టహాసంగా ఫ్లెక్సీలు ,కేకులు అంటూ సంబరాలు చేసుకుంటూ పెద్దల మన్ననలు కోసం ఆడంబరాలు చేస్తున్నారని ఎద్దేవా చేసారు. ఈ తండ్రీ కొడుకులు అధికారం కోసం పడే ఆరాటం ప్రజల ప్రయోజనాల కోసం ,వారి కష్టాల కోసం ఆలోచించట్లేదని విమర్శించారు.గ్రేటర్ ఎన్నికల సమయంలో ఇప్పటి వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం ,ముంపు వస్తే ఇంటికి పదివేలు ఇచ్చారు కాని ఇప్పుడు కనీసం పలకరించే నాదుడే కరువయ్యారు అని తెలిపారు.మిషన్ కాకతీయ పేరుకే చెరువుల పూడికలు తీసుంటే వరద నీరు కాలనీలలోకి ,ఊర్లలోకి రాకుండా ఆ చెరువులలోకి వెళ్ళేవి.కానీ ఈ మిషన్ కాకతీయ నగరంలో అమలు కాలేదని స్పష్టంగా కనపడుతుంది.ఉన్న చెరువులు బిఅర్ఎస్ నాయకులు, ప్రస్తుత ,గత మేయర్ల కబ్జాలతొ కనుమరుగయ్యాయి.300 చెరువుల పరిస్థితి దుస్థితి ఇదే విదంగా ఉంది.ఇప్పటికైనా మంత్రి,ముఖ్యమంత్రి ఈ ముంపు సమస్యలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.నష్టపోయిన వారిని ఆదుకొని మీ పనితీరు,పనితనం మెరుగుపరుచుకోవాలి అని తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి కృష్ణ సాగర్ రావు గారు,రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి,అధికార ప్రతినిధి విఠల్ గారు గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ గారు పాల్గొనడం జరిగింది.

# భారీ వర్షాల నేపథ్యంలో రైతుల పంటల విషయంలో జాగ్రత్తలు పాటించాలి

## -జిల్లా వ్యాప్తంగా వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు

## -మెదక్ జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి

మెదక్, జులై 27:(నేటినిజం ప్రతినిధి):ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మెదక్? జిల్లా వ్యాప్తంగా రైతులు పంటల విషయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని ఈ విషయంలో వ్యవసాయాధికారులు సూచించినట్లుగా జాగ్రత్తలు పాటించినట్లయితే ఎక్కువ మొత్తం పంట నష్టం జరగకుండా ఉంటుందని మెదక్? జిల్లా వ్యవసాయాధికారిణి (డీఏవో) ఆశాకుమారి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల ఆరుతడి పంటలైన పత్తి, మొక్కజొన్న, కంది ,సోయాబీన్, మినుము, పెసర వంటి పంటలలో నీరు నిల్వ ఉండటం వల్ల మొక్కల వద్ద వేరు వ్యవస్థకు సరైన పోషకాలు, గాలి అందకుండా ఉంటుందని ఆశాకుమారి వివరించారు. దీంతెఓ పంటలు ఎరుపు రంగులోకి మారి ఎదుగుదల లోపిస్తుందని అందుకు రైతులు తమ సొంత నిర్ణయాలు తీసుకోకుండా జిల్లాలోని ఆయా మండలాల్లోని మండల వ్యవసాయ అధికారులు (ఏవో), మండల వ్యవసాయా విస్తరణ అధికారులు (ఏఈవోలు)ను సంప్రదించి వారు సూచించిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో నిలిచిన నీటిని బయటకు పంపే విధంగా ఏర్పాటు చేసుకోవాలని... అనంతరం ఎడ్లు, కూలీలు, దంతెల సహాయంతో భూమి గుల్లబారే విధంగా చేయాలని దీని ద్వారా భూమిలోని తేమ తగ్గుతుందని... దీంతో పాటు అదే సమయంలో కలుపు నివారణ కూడా జరుగుతుందని ఆవె తెలిపారు. ఈ వర్షాల ప్రభావం వల్ల భూమిలోని రంధ్రాలు మూసుకుపోవడంతో పంట వేరు వ్యవస్థకు పోషకాలు అందకపోవడం వల్ల పైరు ఎదుగుదల లోపిస్తుందన్నారు. దీని నివారణకు వంద శాతం నీటిలెఓ కరిగే 19?-19?-19, 13?-0? -45 వంటి పోషకాలను ఐదు గ్రాముల నుంచి పది గ్రాముల వరకు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాల్సి ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి సూచించారు. ఈ వాతావరణ ప్రభావం వల్ల తెగులు సోకే అవకాశం ఉన్నందున వీటి నివారణకు కార్బండిజమ్?. మ్యాన్‌కోజెబ్? పొడిని రెండు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే వర్షాల ప్రభావం వల్ల వరి నాట్లు వేసిన పొలాల్లో నీరు నిలబడే అవకాశం ఉన్నా... ఎక్కువైన నీటిని కాలువల ద్వారా కిందకు వెళ్ళేలా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని... గతంలో వేసిన ఎరువులు నీటికి కొట్టుకుపోయే అవకాశం ఉన్నందున వర్షం తగ్గిన తర్వాత వీలును చూసుకొని పొలం గట్లను సరిచేసి బూస్టర్? డోస్?గా 10 నుంచి 15 కిలోల యూరియాను మరియు 15 కిలోల పొటాష్?తో కలిపి చల్లాల్సి ఉంటుందని వివరించారు. అలాగే గత సీజన్?లో కాండం తొలిచే పురుగు, అగ్గి తెగులు ప్రభావం ఎక్కువ ఉన్నందున పొలం గట్లను ఎలాంటి కలుపు మొక్కలు లేకుండా శుభ్రపరచుకోవాలని.. ఏదైనా తెగులు, పురుగు ప్రాథమిక దశలో గుర్తించినట్లయితే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే సమర్థవంతంగా పంటలను రక్షించుకోవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఆశాకుమారి రైతులకు తెలిపారు. ఈ విషయంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రైతులకు సహకరించాలని ఇప్పటికే వారికి ఆదేశాలు జారీ చేశామని ఆశాకుమారి స్పష్టం చేశారు.

ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో
మహాకవి సినారె కళాపీఠం
సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ



పద్మభూషణ్, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత
మహాకవి డా॥ సి.నారాయణ రెడ్డి గారి
92 వ జయంతి సందర్భంగా
తెలంగాణ రాష్ట్ర స్థాయి సాహిత్య పురస్కారాల ప్రదానం

ముఖ్య అతిథి : డా॥ సి. లక్ష్మారెడ్డి గారు
మాజీ మంత్రివర్యులు, జడ్చర్ల శాసనసభ్యులు
సభాధ్యక్షులు : డా॥ నందిని సిధారెడ్డి గారు ప్రముఖకవి
తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు
గౌరవ అతిథి : శ్రీ బాద్మి శివకుమార్ గారు
తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలి అధ్యక్షులు
ఆత్మీయ అతిథి : శ్రీమతి చిగుళ్ళపల్లి పద్మలీల గారు
అధ్యక్షులు, జాతీయ సాహిత్య పరిషత్తు, జడ్చర్ల
సభా సమన్వయం డా॥ పోరెడ్డి రంగయ్య గారు
అధ్యక్షులు, తేజ సాహిత్య సేవా సంస్థ

వేదిక: ప్రేమ్‌రంగా గార్డెన్స్, గంగాపురం రోడ్, జడ్చర్ల
తేది: 30-07-2023 (ఆదివారం) సమయం: ఉ॥ 10.00 గం॥లకు

ఆహ్వానించువారు
మల్లెకేడి రాములు అధ్యక్షులు
మహాకవి సినారె కళాపీఠం సెల్: 8897726645

ప్రత్యేక పురస్కార స్వీకర్తలు
శ్రీ సుదర్శనం వేణుశ్రీ గారు
డా॥ రాయారావు సూర్యప్రకాశ్ రావు గారు

తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి జిల్లాల వారీగా
పురస్కార స్వీకర్తలు

నల్లగొండ : శ్రీ గురిజాల రామశేషయ్య గారు
కరీంనగర్ : డా॥ మచ్చ హరిదాసు గారు
వరంగల్ : డా॥ టి. శ్రీరంగస్వామి గారు
మెదక్ : శ్రీ కందుకూరి శ్రీరాములు గారు
ఖమ్మం : శ్రీ ఎన్.సిహెచ్. చక్రవర్తి గారు
నిజామాబాద్ : శ్రీమతి పొద్దుటూరి మాధవీలత గారు
హైదరాబాద్ : శ్రీ కొరుప్రోలు మాధవరావు గారు
మహబూబ్‌నగర్ : శ్రీ ఎన్వీ. రఘువీర్‌ప్రతాప్ గారు
రంగారెడ్డి : శ్రీ తగుళ్ళ గోపాల్ గారు
ఆదిలాబాద్ : శ్రీ తోకల రాజేశం గారు

# మానవసహిత అంతరిక్ష యాత్ర దిశగా ఇస్రో మరో ముందడుగు

బెంగళూరు, జూలై 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : గగన్‌యాన్ ప్రయోగం దిశగా ఇస్రో మరో ముందడుగు వేసింది. మానవసహిత అంతరిక్ష యాత్ర కలను సాకారం చేసుకునే దిశగా కీలక పరిణామం చోటుచేసుకున్నది. ఇస్రో చేపట్టిన ప్రతిష్మాత్మక మిషన్‌లో కీలక పాత్ర పోషించే ప్రొపల్షన్ సిస్టమ్ పనితీరును మెరుగుపరిచేందుకు గానూ చేపట్టిన పరీక్ష విజయవంతమైంది. ఈ మేరకు గురువారం ఇస్రో వెల్లడించింది. తమిళనాడు రాష్ట్రం మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు. గగన్‌యాన్‌కు సంబంధించిన సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్ (ఎస్ఎంపీఎస్) పనితీరును శాస్త్రవేత్తలు విజయవంతంగా పరీక్షించారు. ఈ పరీక్షలు ప్రొపల్షన్ పనితీరును ధ్రువీకరిస్తాయి. వీటిలో వచ్చే ఫలితాల ఆధారంగా దాని పనితీరును శాస్త్రవేత్తలు మరింత మెరుగుపరుస్తారు.

మూడు రోజుల యాత్ర?

మానవసహిత అంతరిక్ష యాత్రలో భాగంగా ఇస్రో గగన్‌యాన్‌ను ప్రారంభించింది. ఈ యాత్ర మూడు రోజుల పాటు ఉంటుంది. ఈ మిషన్‌లో భాగంగా ముగ్గురు వ్యోమగాములతో కూడిన వ్యోమనౌకను భూమికి 400 కి.మీ దూరంలోని కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. మూడు రోజుల అనంతరం వ్యోమగాములను సురక్షితంగా భూమిపైకి చేర్చడమే ఇస్రో లక్ష్యం.

మరో మూడు పరీక్షలు?

సర్వీస్ మాడ్యూల్- సిస్టమ్ డిమాన్‌స్ట్రేషన్ మాడల్ (ఎస్ఎం-ఎస్‌డీఎం)ఫేజ్-2 టెస్టుల్లో భాగంగా రెండో, మూడో హాట్ టెస్టులను తాజాగా నిర్వహించారు. ఇందులో భాగంగా అన్ని ఇంజిన్ల పనితీరును సమీక్షించారు. థ్రస్టర్ ఇంజిన్లను కంటిన్యూయస్, పల్స్ మోడ్‌లలో విజయవంతంగా పరీక్షించినట్టు ఇస్రో తెలిపింది. ఈనెల 19న మొదటి హాట్ టెస్టును ఇస్రో నిర్వహించింది. వీటితో పాటు మరో మూడు హాట్ టెస్టులను నిర్వహించనున్నట్టు ఇస్రో వర్గాలు తెలిపాయి. ఈ సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్ (ఎస్ఎంపీఎస్)ను బెంగళూరు, తిరువనంతపురంలోని వలియామలలో ఉన్న లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్లలో అభివృద్ధి చేశారు. 'తరువాతి టెస్టులో 350 సెకన్లు లక్ష్యంగా పెట్టుకున్నాం. తదుపరి పరీక్షను చివరి కక్ష్యను చేరుకునేందుకు వీలుగా నిర్వహించనున్నాం. అందులో భాగంగా ఎల్ఏఎం ఇంజిన్లను కంటిన్యూయస్ మోడ్‌లో, ఆర్‌సీఎస్ థ్రస్టర్లను పల్స్ మోడ్‌లో మండించనున్నాం' అని ఇస్రో తెలిపింది.

# గుజరాత్లోని రాజ్‌కోట్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రధాన మంత్రి చేతుల మీదుగా దేశానికి అంకితం

న్యూఢిల్లీ, జులై 27:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో అంతర్జాతీయ విమానాశ్రయంసహా రూ.860 కోట్ల విలువైన అనేక అభివృద్ధి కార్యక్రమాలను జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టులలో సౌనీ యోజన సంధానం-3 ప్యాకేజీలోని 8, 9 దశలు; ద్వారక గ్రామీణ నీటి సరఫరా-పారిశుధ్యం (ఆర్‌డబ్ల్యూఎస్ఎస్) ఉన్నతీకరణ; ఉపర్‌కోట్ కోట పరిరక్షణ, పునరుద్ధరణ, అభివృద్ధి ఫేజ్ ఎ, ఎఏ; నీటిశుద్ధి ప్లాంటు, మురుగు శుద్ధి ప్లాంటు, ఫ్లైఓవర్ వంతెన తదితరాలున్నాయి. కాగా, రాజ్‌కోట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించాక ప్రధాన భవనాన్ని ప్రధాని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ- ఇవాళ రాజ్‌కోట్‌కే కాకుండా సౌరాష్ట్ర ప్రాంతం మొత్తానికీ సుదినమని అభివర్ణించారు. తుపాను, వరదల వంటి ఇటీవలి ప్రకృతి విపత్తుల వల్ల ఈ ప్రాంతంలో సంభవించిన ప్రాణనష్టంపై విచారం వ్యక్తం చేస్తూ ప్రధాని వారికి నివాళి అర్పించారు. ప్రభుత్వం, ప్రజలు సమష్టిగా ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బాధితులకు పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ దిశగా ఇప్పటికే గుజరాత్ ప్రభుత్వానికి కేంద్రం అన్నివిధాలా సహకరిస్తున్నదని గుర్తుచేశారు. సౌరాష్ట్ర వృద్ధి చోదకంగా నేడు రాజ్‌కోట్ గుర్తింపు పొందిందని ప్రధాని అన్నారు. పరిశ్రమలు, సంస్కృతి, వంటకాలకు ప్రాధాన్యం వగైరాలన్నీ ఉన్నప్పటికీ, అంతర్జాతీయ విమానాశ్రయం లేని లోటు ఇవాళ తీరిందని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేగా తొలిసారి తనను శాసనసభకు పంపింది రాజ్‌కోట్ ప్రజలేనని, ఈ నగరం తనకెంతో నేర్పిందని ప్రధాని గుర్తు చేసుకున్నారు. "రాజ్‌కోట్ రుణం ఎన్నటికీ తీర్చలేనిది. కానీ, ఎంతోకొంత తీర్చడానికి నేను సదా ప్రయత్నిస్తుంటాను" అన్నారు.

రాజ్‌కోట్‌లో విమానాశ్రయం ప్రారంభించడాన్ని ప్రస్తావిస్తూ- దీనివల్ల ప్రజలకు ప్రయాణ సౌలభ్యంతోపాటు ఇక్కడి పరిశ్రమలకూ ఎంతో ప్రయోజనం ఉంటుందని ప్రధానమంత్రి అన్నారు. ఒకనాడు రాష్ట్రానికి కొత్త ముఖ్యమంత్రిగా తాను కలగన్న 'మినీ జపాన్'ను రాజ్‌కోట్ సాకారం చేసిందని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పుడీ నగరానికి విమానాశ్రయం రూపంలో నూతనోత్తేజాన్ని, విమానయాన సదుపాయాన్ని అందించే శక్తికేంద్రం సమకూరిందని పేర్కొన్నారు. అలాగే సౌని యోజన గురించి మాట్లాడుతూ- ఈ పథకం కింద ఇవాళ ప్రారంభించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయితే, ఈ ప్రాంతంలోని అనేక గ్రామాలకు తాగు-సాగునీటి సదుపాయం కలుగుతుందని ప్రధాని తెలిపారు. దీంతోపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం నేపథ్యంలో రాజ్‌కోట్ ప్రజలను ఆయన అభినందించారు.

గడచిన 9 సంవత్సరాల్లో ప్రతి ప్రాంతం, ప్రతి సామాజిక వర్గం జీవిత సౌలభ్యానికి కేంద్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందని ప్రధానమంత్రి అన్నారు. "మేము 'సుపరిపాలన' హామీతో అధికారంలోకి వచ్చాం? ఇవాళ దాన్ని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నాం'' అని ఆయన గుర్తుచేశారు. "పేదలు, దళితులు, గిరిజనులు లేదా వెనుకబడిన తరగతుల వారి జీవితాల మెరుగుకు మేము నిరంతరం కృషి చేస్తున్నాం" అని ప్రధాని నొక్కిచెప్పారు. దేశంలో పేదరిక స్థాయి చాలా వేగంగా తగ్గుతున్నదని, కేవలం గత ఐదేళ్లలోనే 13.5 కోట్లమంది పౌరులు పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. వీరంతా నేడు దేశంలో నయా-మధ్యతరగతిగా ఎదుగుతున్నారంటూ తాజా నివేదిక పేర్కొనడాన్ని ఆయన ఉటంకించారు. ఈ మేరకు దేశంలో మధ్యతరగతి, నయా-మధ్యతరగతి సహా ఆ వర్గం మొత్తానికీ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తున్నదని ప్రధాని వివరించారు.

అనుసంధానంపై మధ్యతరగతి చిరకాల డిమాండ్‌ను ప్రధాని ప్రస్తావించారు. గడచిన 9 ఏళ్లలో ఈ దిశగా తాము చేపట్టిన చర్యలను ఏకరవు పెట్టారు. ఈ మేరకు 2014లో కేవలం 4 నగరాల్లో మాత్రమే మెట్రో నెట్‌వర్క్ ఉండగా, నేడు 20కిపైగా నగరాలకు విస్తరించినట్లు చెప్పారు. అలాగే వందే భారత్ వంటి ఆధునిక రైళ్లు 25 మార్గాల్లో నడుస్తుండగా- 2014తో పోలిస్తే నేడు విమానాశ్రయాల సంఖ్య 70 నుంచి రెట్టింపు అయిందన్నారు. ''విమాన సేవల విస్తరణ మన విమానయాన రంగాన్ని కొత్త శిఖరాలకు చేర్చింది. మన విమానయాన సంస్థలు నేడు రూ.కోట్ల విలువైన విమానాలు కొంటున్నాయి" అని గుర్తుచేశారు. మరోవైపు విమానాల తయారీ దిశగా గుజరాత్ ముందడుగు వేస్తోందనన్నారు. "దేశ ప్రజలకు జీవన సౌలభ్యం-నాణ్యత కల్పించడమే మా ప్రభుత్వ ప్రాథమ్యాలలో కీలకం" అని ప్రధాని వ్యాఖ్యానించారు. లోగడ ఆస్పత్రులు/బిల్లు చెల్లింపు కేంద్రాల వద్ద బారులు తీరడం, బీమా-పెన్షన్ సమస్యలు, పన్ను రిటర్నుల దాఖలులో చిక్కులు వంటి అనేక సమస్యలు ప్రజలను బాధించేవని ఆయన గుర్తుచేశారు. అయితే, 'డిజిటల్ భారతం' అమలుతో ఇప్పుడు ఇవన్నీ అదృశ్యమయ్యాయని తెలిపారు. మొబైల్ బ్యాంకింగ్, ఆన్‌లైన్ రిటర్నుల దాఖలు, స్వల్ప వ్యవధిలోనే పన్ను వాపసు మొత్తం నేరుగా బ్యాంకు ఖాతాలో జమ వంటివి ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

దేశంలో పక్క ఇళ్ల ప్రాముఖ్యాన్ని ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ- "మేము పేదల గృహావసరం తీర్చాం.. మధ్యతరగతి కలలను కూడా నెరవేర్చాం" అన్నారు. మధ్యతరగతి వర్గాలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ.18 లక్షలదాకా ప్రత్యేక సబ్సిడీ ఇచ్చామని గుర్తుచేశారుర. దీనికింద గుజరాత్‌లో 60 వేలసహా దేశవ్యాప్తంగా 6 లక్షలకుపైగా కుటుంబాలు లబ్ధి పొందాయని ఆయన తెలిపారు. ఇక గృహనిర్మాణం పేరిట స్థిరాస్తి వ్యాపార సంస్థల మోసాలను ప్రస్తావిస్తూ- గత ప్రభుత్వాల హయాంలో సరైన చట్టం లేనందున డబ్బు చెల్లించిన ఏళ్ల తరబడి ఇళ్లు స్వాధీనం చేయని ఉదంతాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో తాము 'రెరా' చట్టం రూపొందించి ప్రజల సొమ్ముకు భద్రత కల్పించామని, వారి ప్రయోజనాలను కాపాడేది ప్రస్తుత ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఈ మేరకు "లక్షలాది ప్రజల సొమ్ముకు రెరా చట్టం నేడు దోపిడీనుంచి రక్షణనిస్తోంది'' అని ఆయన వ్యాఖ్యానించారు.

మన దేశంలో ఇంతకుముందు ద్రవ్యోల్బణం 10 శాతానికి చేరిందని ప్రధానమంత్రి అన్నారు. అయితే, కరోనా మహమ్మారితోపాటు యుద్ధ సంక్షోభం వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రస్తుత ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచిందని పేర్కొన్నారు. "పొరుగు దేశాలలో ద్రవ్యోల్బణం 25-30 శాతందాకా పెరిగినా భారతదేశంలో నేడు ఆ పరిస్థితి లేదు. ఆ మేరకు సంపూర్ణ అవగాహనతో దీన్ని నియంత్రించేందుకు మేం కృషి చేస్తున్నాం. భవిష్యత్తులోనూ ఈ విధానాన్ని కొనసాగిస్తాం" అని ప్రధాని కృతనిశ్చయం ప్రకటించారు.

ప్రజలకు ఖర్చుల ఆదాతోపాటు మధ్యతరగతి వర్గాల్లో గరిష్ఠ పొదుపుపై ప్రభుత్వం భరోసా ఇస్తోందని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. దేశంలో 9 ఏళ్ల కిందట రూ.2 లక్షల వార్షికాదాయంపై పన్ను ఉండేదని, ఇవాళ రూ.7 లక్షలదాకా ఆదాయంపై పన్ను లేదని పేర్కొంటూ- "రూ.7 లక్షల వార్షికాదాయంపై పన్ను సున్నా" అని వ్యాఖ్యానించారు. ఈ విధంగా నగరాల్లోని మధ్యతరగతి కుటుంబాలకు ఏటా రూ.వేలల్లో ఆదా అవుతోందని పేర్కొన్నారు. చిన్న పొదుపు మొత్తాలపై అధిక వడ్డీ, ఉద్యోగుల భవిష్య నిధిపై వడ్డీ 8.25 శాతానికి పెంపు గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ప్రభుత్వ విధానాలు పౌరులకు డబ్బును ఎలా ఆదా చేస్తున్నదీ వివరిస్తూ- మొబైల్ ఫోన్ వినియోగ వ్యయంలో తగ్గుదలను ప్రధాని ఉదాహరించారు. ఈ మేరకు 2014లో 1 జీబీ డేటా రూ.300గా ఉండేదని, ఆ లెక్కన చూస్తే నేడు సగటున ఒక్కొక్కరు నెలకు 20 జీబీ డేటా వాడుతుండగా, ప్రతినెల రూ.5000కుపైగా ఆదా అవుతున్నట్లేనని వివరించారు.

జనౌషధి కేంద్రాల్లో ప్రజలకు చౌకగా మందులు లభించడాన్ని ప్రస్తావిస్తూ- నిత్యం చాలా మందులు వాడాల్సిన వారికి ఇదొక వరం వంటిదని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ విధంగా పేద, మధ్యతరగతి ప్రజలకు దాదాపు రూ.20,000 కోట్లదాకా ఆదా అవుతున్నదని తెలిపారు. ''పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలపై అవగాహనగల ప్రభుత్వం పనితీరు ఇలా ఉంటుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. గుజరాత్, సౌరాష్ట్ర అభివృద్ధి విషయంలో ప్రభుత్వం సంపూర్ణ అవగాహనతో కృషి చేస్తోందని ప్రధాని అన్నారు. సౌని పథకంతో ఈ ప్రాంతంలో నీటి సమస్య తీరుతోందని గుర్తుచేశారు. ఈ మేరకు "సౌరాష్ట్రలో అనేక ఆనకట్టలు, వేలాది చెక్ డ్యామ్‌లు నిర్మించడంతో అవన్నీ నేడు నీటి వనరులుగా మారాయి. ఇంటింటికీ నీరు పథకం కింద గుజరాత్‌లోని కోట్లాది కుటుంబాలకు ఇప్పుడు కొళాయి నీరందుతోంది" అని ఆయన వివరించారు.

చివరగా- గత 9 ఏళ్లలో తీర్చిదిద్దిన ఈ పాలనా విధానం సమాజంలోని ప్రతివర్గం అవసరాలు-ఆకాంక్షలకు అనుగుణంగా మారిందని ప్రధాని అన్నారు. ''వికసిత భారతం నిర్మాణానికి ఇదొక మార్గం. ఈ బాటలో పయనించడం ద్వారా మనం అమృత కాల సంకల్పాలను సాకారం చేసుకోవాలి" అని పిలుపునిస్తూ ఆయన తన ప్రసంగం ముగించారు.

ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా, పార్లమెంటు సభ్యుడు శ్రీ సి.ఆర్.పాటిల్, గుజరాత్ మంత్రులు, శాసనసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త విమాన అనుసంధానం మెరుగుపై ప్రధాని దార్శనికత రాజ్‌కోట్‌లో కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో సాకారమైంది. ఈ విమానాశ్రయం 2500కుపైగా విస్తీర్ణంలో రూ.1400 కోట్ల వ్యయంతో నిర్మితమైంది. ఇక్కడ ఆధునిక సాంకేతికత, సుస్థిర సదుపాయాలతో కూడిన ఏర్పాట్లున్నాయి. టెర్మినల్ భవనం 'గృహ-4' ((గ్రీన్ రేటింగ్ ఫర్ ఇంటిగ్రేటెడ్ హ్యాబిటాట్ అసెస్‌మెంట్) నిబంధనలకు అనుగుణంగా నిర్మించబడింది. అలాగే కొత్త టెర్మినల్ భవనం (ఎన్ఐటిబి) డబుల్ ఇన్సులేటెడ్ రూఫింగ్ సిస్టమ్, స్కైలైట్లు, ఎల్ఇడి లైటింగ్, తక్కువ వేడిని గ్రహించే పెంకులు తదితర విశేషాలతో రూపొందించబడింది.

రాజ్‌కోట్ సాంస్కృతిక చైతన్యం విమానాశ్రయ టెర్మినల్ భవన రూపకల్పనకు ప్రేరణనిచ్చింది. ఇది తనదైన దాని సుందర బాహ్య ముఖద్వారం, అద్భుతమైన అంతర్భాగాలతో లిప్పన్ కళ నుంచి దాండియా నృత్యం వరకూ కళారూపాలను ప్రతిబింబిస్తుంది. ఈ విమానాశ్రయం స్థానిక నిర్మాణ వారసత్వానికి ప్రతిరూపంగా ఉండటమేగాక గుజరాత్‌లోని కతియావాడ్ ప్రాంతం కళలు-నృత్య రూపాల సాంస్కృతిక వైభవాన్ని చాటుతుంది. ఈ కొత్త విమానాశ్రయం రాజ్‌కోట్ స్థానిక ఆటోమొబైల్ పరిశ్రమ అభివృద్ధికి మాత్రమేగాక రాష్ట్రమంతటా వాణిజ్యం, పర్యాటకం, విద్య, పారిశ్రామిక రంగాల ప్రగతికి దోహదం చేస్తుంది.

నగరంలో కొత్త విమానాశ్రయంసహా రూ.860 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రధాని ప్రారంభించారు. వీటిలో సౌనీ యోజన సంధానం-3 ప్యాకేజీలోని 8, 9 దశలు నీటిపారుదల సౌకర్యాలను మరింత బలోపేతం చేస్తాయి. అలాగే సౌరాష్ట్ర ప్రాంత తాగునీటి అవసరాలు తీరుస్తాయి; ద్వారక గ్రామీణ నీటి సరఫరా-పారిశుధ్యం (ఆర్‌డబ్ల్యూఎస్ఎస్) ఉన్నతీకరణతో అనేక గ్రామాలకు పైప్‌లైన్ల ద్వారా తాగునీరు సరఫరా అవుతుంది. ఇవేకాకుండా ఉపర్‌కోట్ కోట పరిరక్షణ, పునరుద్ధరణ, అభివృద్ధి ఫేజ్ ఎ, ఎఏ; నీటిశుద్ధి ప్లాంటు, మురుగు శుద్ధి ప్లాంటు, ఫ్లైఓవర్ వంతెన తదితరాలు కూడా ఉన్నాయి.


కవన మిత్ర
సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ
నాగారం,మం:కీసర
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా



డా. తిరునగరి స్మారక సాహిత్య పురస్కారాలు -2023
భారత్ భాషాభూషణ్,కవితిలక,తెలంగాణాప్రభుత్వ దాశరథి అవార్డు గ్రహీత,డా.తిరునగరి గారి జయంతి (సెప్టెంబర్24)సందర్భంగా కవనమిత్ర సాహిత్య సేవా సంస్థ సాహితీ అవార్డులు ఇవ్వడానికి సంకల్పించింది.
ఎంపికైన వచన కవిత్వం మరియు పద్య కవితా సంకలన రచయితలకు ఒక్కొక్కరికి *5,116* రూపాయల నగదు పురస్కారంతో పాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుంది.
రచయితలు 2022 సంవత్సరంలో ప్రచురితమైన కవితా సంకలనాలను 3చొప్పున,హామీ పత్రం జత చేసి *జూలై31*వ తేదీ లోపు పంపించాలి.
రచనలు పంపవలసిన చిరునామా:
పెసరు లింగారెడ్డి,
ఇంటి నం:10-650/1
రవీంద్ర నగర్, *నాగారం*,
కీసర మండలం,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా,500083.
మొబైల్:9010292500


# మంత్రి, ఎమ్మెల్యే ప్రారంభించిన శిలాఫలకం.. గంటల వ్యవధిలోనే తొలిగింపు

మహబూబ్‌నగర్, జులై 27:: 33/11 కేవీ సబ్ స్టేషన్ ను మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే వి.యం అబ్రహం శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభించిన గంటల వ్యవధిలోనే విద్యుత్ అధికారులు శిలాఫలకం తొలిగించిన ఘటన జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని ఉప్పల్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈవిషయంపై ఉప్పల్ సర్పంచ్ ఎన్.జయంతి, ఎంపీటీసీ ప్రహ్లాదరెడ్డిని ఆంధ్రప్రభ వివరణ కోరగా.. ఈ సబ్ స్టేషన్ గతంలోనే ఓపెనింగ్ జరిగిందని, ఇప్పుడు రీఓపెనింగ్ చేస్తున్నారన్నారు. ఇంకా పనులు మిగిలే ఉన్నాయన్నారు. 33/11కేవీ సబ్ స్టేషన్ ప్రారంభం వాయిదా పడిందని, రాత్రి మాకు తెలిపి ఉదయాన్నే గ్రామ సర్పంచ్ కు, ఎంపీటీసీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఉదయాన్నే ప్రారంభించినట్లు వారు తెలిపారు. తమకు సమాచారం లేనప్పుడు, ఆ శిలాఫలకంలో తమ పేర్లు తొలగిం చాలని సర్పంచ్ ఎన్ జయంతి, ఎంపీ టీసీ ప్రహ్లాదరెడ్డి విద్యుత్ అధికారులను కోరగా.. మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే అబ్రహం ప్రారంభించిన గంటల వ్యవధిలోనే శిలాఫలకాన్ని తొలిగించడం చర్చనీయాంశంగా మారి ంది. ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ప్రారంభించడంపై ప్రజలు మండిపడుతున్నారు.

# శ్రీశైలంలో ఆర్జిత, సామూహిక అభిషేకాలు తాత్కాలికంగా రద్దు.. కారణం ఏంటంటే!

అమరావతి, జులై 27:ఆగస్టు 17వ తేదీ నుంచి సెప్టెంబరు 15వ తేదీ వరకు నిజ శ్రావణమాసం సందర్భంగా శ్రీశైలం దేవస్థానంలో ఆర్జిత, సామూహిక అభిషేకాలను నిర్దేశిత తేదీల్లో నిలుపుదల చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వెల్లడించారు. అధిక శ్రావణంలోనూ పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చే అవకాశముందన్నారు. భారీ వర్షాల కారణంగా వచ్చే వరద నీటిని దిగువ ప్రాంతాలకు పంపేందుకు ఆగస్టులో శ్రీశైలం ఆనకట్ట గేట్లను ఓపెన్? చేసే అవకాశం ఉండడంతో ఈ సేవల నిలుపుదల నిర్ణయాన్ని తీసుకున్నామని ఆయన చెప్పారు.

ఆగస్టు 12 నుంచి సెప్టెంబర్ 15 వరకు వచ్చే శని, ఆది, సోమవారాలతో పాటు , స్వాతంత్ర్య దినోత్సవం, వరలక్ష్మి వ్రతం, శ్రీకృష్ణాష్టమి రోజున అభిషేకాలు, సామూహిక అభిషేకాలను నిలుపుదల చేసినట్లు ఈవో చెప్పారు. ఈ రోజుల్లో మూడు విడతల వారిగా భక్తులకు అలంకార దర్శనం , స్పర్శ దర్శనం కల్పిస్తున్నామని వెల్లడించారు. స్వామివారి స్పర్శదర్శనం టికెట్లను ఆన్‌లైన్ ద్వారా పొందవలసి ఉంటుందని అన్నారు.

ఇప్పటికే ఆగస్టు మాసపు టికెట్ల కోటాను దేవస్థానం వెబ్‌సైట్‌లో అందుబాటులో పెట్టినట్టు తెలిపారు. సెప్టెంబర్ మాసపు టికెట్ల కోటాను ఆగస్టు 25 వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నిర్దిష్ట రోజుల్లో కాకుండా మంగళ, బుధ, గురు, శుక్రవారాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి ఉచిత స్పర్శదర్శనం యథావిధిగా కొనసాగుతుందన్నారు.

# హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ సర్వీసులు రద్దు.. అత్యవసరమైతే ఖమ్మం మీదుగా మళ్లింపు

అమరావతి, జులై 27: మున్నేరు వరద నీరు జాతీయ రహదారిపైకి చేరుకోవడంతో విజయవాడ-హైదరాబాద్ మధ్య ఆర్టీసీ బస్సుల రాకపోకలను అధికారులు ఆపేశారు. ఎన్‌టీఆర్ జిల్లా ఐతవరం వద్ద జాతీయ రహదారిపైకి వరద నీరు చేరింది. అక్కడి పరిస్థితుల నేపథ్యంలో 65వ నంబర్ జాతీయ రహదారిపై రాకపోకలను పోలీసులు ఆపేశారు. పోలీసు అధికారుల సూచన మేరకు విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే ఆర్టీసీ సర్వీసులను గురువారం సాయంత్రం నుంచి అధికారులు ఆపేశారు. అత్యవసరమైతే ఖమ్మం మీదుగా సూర్యాపేట నుంచి ఆర్టీసీ బస్సులు నడిపేందుకు అధికారులు నిర్ణయించారు.

65వ నంబర్ జాతీయ రహదారిపై విజయవాడ-హైదరాబాద్ మధ్య రోజుకు ఐదొందల వరకు ఆర్టీసీ సర్వీసులు నడుస్తుంటాయి. ఒక్క విజయవాడ నుంచే కాకుండా ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ఆర్టీసీ సర్వీసులు విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు ప్రయాణికులను చేరవేస్తుంటాయి. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున కురిసిన భారీ వర్షాలకు వరద నీరు జాతీయ రహదారి పైకి వచ్చి చేరింది. 18 ఏళ్ల తర్వాత హైదరాబాద్-విజయవాడ రహదారిపైకి వరద నీరు చేరినట్లు అధికారులు చెపుతున్నారు.

2005లో చివరిసారిగా విజయవాడ-హైదరాబాద్ రహదారిపైకి వరద నీరు వచ్చింది. సాయంత్రం ప్రయాణికులతో వెళ్లిన బస్సులను ఐతవరం వద్ద ఆపేసి మదిర-ఖమ్మం మీదుగా హైదరాబాద్ వైపు పంపారు. ఆపై సాయంత్రం 4.45 గంటల నుంచి విజయవాడ నుంచి వెళ్లే అన్ని ఆర్టీసీ సర్వీసులను అధికారులు ఆపేశారు. హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల నుంచి డిమాండ్ వ్యక్తమైన పక్షంలో తిరువూరు-ఖమ్మం-సూర్యాపేట మీదుగా బస్సు సర్వీసులు నడిపేందుకు అధికారులు నిర్ణయించారు. నందిగామ, జగ్గయ్యపేట, కోదాడ ప్రయాణికులకు బస్సులు పునరుద్ధరించే వరకు సర్వీసులు నిలిపేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# హైకోర్టు సీజేగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్




అమరావతి, జులై 27:ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో ప్రమాణం చేయించారు.

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సీజే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఏపీ హైకోర్టు సీజేగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ని సీఎం వైయస్ జగన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం వైఎస్ జగన్, టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడు, పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన ధీరజ్ సింగ్ ఠాకూర్ గురువారం రాత్రి అమరావతికి చేరుకున్నారు. ఇవాళ ఉదయం ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా ఆయన ప్రమాణం చేశారు. 1964 ఏప్రిల్ 25న జస్టిన్ ఠాకూర్ జన్మించారు. 1989 లో ఢిల్లీలో న్యాయవాది వృత్తిని చేపట్టారు. ఆ తర్వాత ఆయన జమ్మూకాశ్మీర్ లో న్యాయవాదిగా పనిచేశారు. 2011లో ఆయన సీనియర్ అడ్వకేట్ అయ్యారు. 2013 మార్చి 8న జమ్మూ కాశ్మీర్ హైకోర్టుకు శాశ్వత జడ్జిగా నియమితులయ్యారు. 2022 జూన్ 10న ఠాకూర్ ముంబై హైకోర్టుకు బదిలీ అయ్యారు. ముంబై నుండి ఆయనను ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా నియమించారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన ధీరజ్ సింగ్ ఠాకూర్ కుటుంబంలో అందరూ న్యాయమూర్తులే. సుప్రీంకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ తీర్థసింగ్ ఠాకూర్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సోదరుడు.

# 21 కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు సూత్రప్రాయ ఆమోదం

న్యూఢిల్లీ, జులై 27:దేశంలో కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్స్ (జిఎఫ్ఎ) పాలసీ, 2008ని రూపొందించింది. పాలసీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వంతో సహా ఏ డెవలపర్ అయినా విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే వారు తగిన స్థలాన్ని గుర్తించి, విమానాశ్రయ నిర్మాణానికి ముందస్తు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి 'సైట్ క్లియరెన్స్' కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనను సమర్పించాలి. అనంతరం 'సూత్రప్రాయ' ఆమోదం లభిస్తుంది.

దేశవ్యాప్తంగా గోవాలోని మోపా, నవీ ముంబై, మహారాష్ట్రలోని షిర్డీ మరియు సింధుదుర్గ్, కర్ణాటకలోని కలబురగి, విజయపుర, హాసన్ మరియు శివమొగ్గ, మధ్యప్రదేశ్‌లోని దబ్రా (గ్వాలియర్) ఉత్తరప్రదేశ్‌లోని ఖుషినగర్ మరియు నోయిడా (జేవార్), గుజరాత్‌లోని ధోలేరా మరియు హిరాసర్, పుదుచ్చేరిలోని కారైకల్, ఆంధ్రప్రదేశ్‌లోని దగదర్తి, భోగాపురం మరియు ఓర్వకల్ (కర్నూలు), పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్, సిక్కింలోని పాక్యోంగ్, కేరళలోని కన్నూరు మరియు మరియు అరుణాచల్ ప్రదేశ్‌లోని హోలోంగి (ఇటానగర్)లో 21 కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు భారత ప్రభుత్వం 'సూత్రప్రాయ' ఆమోదం తెలిపింది. వీటిలో 11 అనగా దుర్గాపూర్, షిర్డీ, కన్నూర్, పాక్యోంగ్, కలబురగి, ఓర్వకల్ (కర్నూల్), సింధుదుర్గ్, ఖుషీనగర్, ఇటానగర్, మోపా మరియు శివమొగ్గ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించబడింది.

అంతేకాకుండా పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ప్రాంతీయ విమానయాన కనెక్టివిటీని ఉత్తేజపరిచేందుకు మరియు విమాన ప్రయాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి 21-10-2016న ప్రాంతీయ కనెక్టివిటీ స్కీమ్ (ఆర్‌సిఎస్)-ఉడాన్ (ఉడేదేశ్‌కాఆమ్‌నాగ్‌రిక్)ని కూడా ప్రారంభించింది. ఉడాన్ యొక్క అవార్డ్ రూట్‌లలో చేర్చబడిన మరియు ఆర్‌సిఎస్ కార్యకలాపాల ప్రారంభించడానికి అప్‌గ్రేడేషన్ / డెవలప్‌మెంట్ అవసరమయ్యే విమానాశ్రయం "అన్‌సర్వ్ మరియు తక్కువ సేవలందించే విమానాశ్రయాలు/హెలిపోర్ట్‌లు/వాటర్ ఏరోడ్రోమ్‌ల పునరుద్ధరణ/అప్‌గ్రేడేషన్" పథకం కింద అభివృద్ధి చేయబడింది. ఈ పథకం కింద బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మరియు ఈశాన్య రాష్ట్రాలతో సహా దేశమంతటా అన్‌సర్వ్ ఉ తక్కువ సేవలందించే విమానాశ్రయాలు/ఎయిర్‌స్ట్రిప్‌లు పునరుద్ధరణ/అభివృద్ధి మరియు ఉడాన్ విమానాలను నడపడానికి గుర్తించబడ్డాయి/ప్రదానం చేయబడతాయి. 2016లో ఉడాన్ పథకం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు 74 విమానాశ్రయాలు (హెలిపోర్ట్‌లు, వాటర్ ఏరోడ్రోమ్‌లు ఉ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలతో సహా) దేశవ్యాప్తంగా ఉడాన్ (ఉడేదేశ్‌కాఆమ్‌నాగ్‌రిక్) కింద పని చేస్తున్నాయి.

ఆర్‌సిఎస్ కింద అమలు చేయబడిన/పునరుద్ధరించిన విమానాశ్రయాల రాష్ట్రాల వారీ జాబితా అనుబంధంలో ఉంది.

పైన పేర్కొన్న 21 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలలో గోవాలోని మోపా, మహారాష్ట్రలోని నవీ ముంబై, పుదుచ్చేరిలోని కారైకల్, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ (నోయిడా) గుజరాత్‌లోని ధోలేరా మరియు హిరాసర్ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని భోగాపురంలో 7 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వం 'సూత్రప్రాయ' ఆమోదం తెలిపింది. ఈ 7 విమానాశ్రయాలలో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) తన స్వంత వనరుల నుండి వరుసగా రూ.1405 కోట్లు మరియు రూ.1305 కోట్ల మొత్తం ప్రాజెక్టు వ్యయంతో హిరాసర్ మరియు ధోలేరా అనే రెండు విమానాశ్రయాలను అభివృద్ధి చేసింది. మిగిలిన గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్‌లకు ఫైనాన్స్ చేయడం సంబంధిత ఎయిర్‌పోర్ట్ డెవలపర్‌ల బాధ్యత. ఇంకా విమానాశ్రయ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి భూసేకరణ, తప్పనిసరి అనుమతుల లభ్యత, ఆర్థిక మూసివేత మొదలైన అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ (ఎంఒసిఏ) గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలతో సహా దేశంలో విమానాశ్రయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రైవేట్ పెట్టుబడిదారుల నుండి పెట్టుబడులను ఆకర్షించడానికి వివిధ చర్యలు చేపట్టింది. ఎఫ్‌డిఐ పాలసీ కింద గ్రీన్‌ఫీల్డ్ మరియు బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయ ప్రాజెక్టులలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) అనుమతించబడ్డాయి. కేరళలోని కన్నూర్ (రూ. 2342 కోట్లు), పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్ (రూ. 670 కోట్లు) గోవాలోని మోపా (రూ. 3400 కోట్లు), నవీ ముంబై (రూ. 19646 కోట్లు), మహారాష్ట్రలోని సింధుదుర్గ్ (రూ. 520 కోట్లు), ఆంధ్రప్రదేశ్‌లోని భోగాపురం (రూ. 2500 కోట్లు), ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా (జేవార్) (రూ. 10056 కోట్లు) ప్రైవేట్ పెట్టుబడితో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) పద్ధతిలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధిని చేపట్టిన వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు 'సూత్రప్రాయంగా' ఆమోదం తెలిపింది.

విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయంగా అప్‌గ్రేడ్ చేయడం ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మరియు సంబంధిత విమానాశ్రయ నిర్వాహకులు ఎప్పటికప్పుడు వాణిజ్య సాధ్యత, ట్రాఫిక్ డిమాండ్, భూమి లభ్యత మొదలైన వాటిపై ఆధారపడి ఉంటుంది. 2014 నుండి తిరుపతి, విజయవాడ, ఖుషీనగర్ మరియు మోపా అనే 4 విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా ప్రకటించారు. దీంతో అంతర్జాతీయ విమానాశ్రయాల సంఖ్య 30కి చేరింది.

భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధి కోసం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్స్ పాలసీ, 2008ని రూపొందించింది. విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్న దరఖాస్తుదారు 'సైట్ క్లియరెన్స్' మరియు 'సూత్రప్రాయంగా' ఆమోదం కోసం స్టీరింగ్ కమిటీకి నిర్దిష్ట ఫార్మాట్‌లో దరఖాస్తును సమర్పించాలి. ఆ తర్వాత దరఖాస్తుదారు షెడ్యూల్ ప్రకారం విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలి.

ఈరోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వి.కె. సింగ్ (రిటైర్డ్) ఈ సమాచారాన్ని అందించారు.

# మూసీ ప్రాజెక్టుకు భారీ వరదపై అప్రమత్తంగా ఉండాలి-కలెక్టర్ కర్ణన్



నల్గొండ, జులై 27: మూసీ ప్రాజెక్ట్ ఎగువన ఉన్న హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని మూసీ ప్రాజెక్టుకు భారీగా వస్తున్న వరద ప్రవాహం నేపథ్యంలో అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తాతో కలిసి మూసీ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.అలాగే మూసీ ప్రాజెక్ట్ కు వస్తున్న ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూసీ ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతాల నుండి పెద్ద మొత్తంలో మూసీ ప్రాజెక్టుకు వరద వస్తున్న నేపథ్యంలో అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. కాగా ప్రాజెక్టుకు వస్తున్న భారీ వరదల కారణంగా అధికారులు ఇప్పటికే మూసీ ప్రాజెక్ట్ 8 క్రస్టు గేట్లను ఏడు ఫీట్ల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. కాగా మూసీ ప్రాజెక్ట్ దిగువన ఉన్న గ్రామాల ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ మూసీ ప్రవాహంలోకి దిగకూడదని, జాలర్లు చేపల వేటకు వెళ్లకూడదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# వనమాకు పెరుగుతున్న సపోర్టు.. ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధుల మద్దతు!



ఖమ్మం, జులై 27: (నేటినిజం ప్రతినిధి): ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదని హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో ఆయనకు పార్టీ అధిష్ఠానం నుంచే కాకుండా పలు ప్రజా సంఘాలు సపోర్ట్‌గా నిలుస్తున్నాయి. సుప్రీం కోర్టులో ఈ తీర్పును వనమా సవాల్ చేయనున్న నేపథ్యంలో ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు అండగా ఉంటామని చెబుతూ తీర్మానం చేశాయి. ఇవ్వాల హైదరాబాద్?లోని ఎమ్మెల్యే క్వార్టర్స్?లో వనమాని కలిసిన పలువురు తమ సంఘీభావం తెలిపారు.

వనమా వెంకటేశ్వరరావుకు మద్దతుగా కొత్తగూడెం నియోజక వర్గంలో అన్ని హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ఇవ్వాల (శుక్రవారం) భేటీ అయ్యారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు నాయకత్వంలోనే తాము పనిచేస్తామని వారంతా ఏకగ్రీవ తీర్మానం చేశారు. వనమాకు సపోర్టుగా ఉంటామని ప్రతిజ్ఞ కూడా చేశారు.. వనమా వెంకటేశ్వరరావుపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టతామని, కొంతమంది చేస్తున్న కుట్రలపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాబోయే ఎన్నికల్లో కూడా వనమా వెంకటేశ్వరరావుని భారీ మెజార్టీతో గెలిపించుకుని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్?కు కానుకగా ఇస్తామని తెలిపారు. ఇక.. సీఎం కేసీఆర్?, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్?ఎస్? పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేసిన వనమా వెంకటేశ్వరరావే తమ నేత అంటూ నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ అవుతున్నాయి.

# ఆర్టీసీ బస్సు - కంటైనర్ ఢీ -ప్రయాణీకులు సేఫ్

నిజామాబాద్, జులై 27:ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సు సడన్ గా బ్రేక్ వేయడంతో దాని వెనకాలే వస్తున్న కంటైనర్ వాహనం బస్సును ఢీ కొట్టింది . ఈ బస్సులో ఉన్న ఒకరికితలకు తీవ్ర గాయాలయ్యాయి, మరో 35 మంది సురక్షితంగా ఉన్నారు వివరాలు ఎలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి 36 మంది ప్యాసింజర్లతో బోధన్ కు బయలుదేరిన సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు బస్వాపూర్ గ్రామ సమీపంలోని44 జాతీయ రహదారి హైవే బ్రిడ్జి సమీపంలోనికి రాగానే, బస్సు డ్రైవర్ సడన్ గా బ్రేక్ వేశాడు. దీంతో అదే దారిలో వెనకాలే వస్తున్న కంటైనర్ వాహనం వెనకాల నుంచి వచ్చి బస్సును ఢీ కొట్టింది .

ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిని అంబులెన్స్ లో మెదక్ జిల్లా రామయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మిగతా ప్రయాణికులు వేరే బస్సులు వారి గమ్యస్థానానికి వెళ్లిపోయారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు

# కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు

## -జూపల్లికి కొల్లాపూర్ టికెట్ ఎండమవేనా?

నాగర్‌కర్నూల్, జూలై 28 (ఎక్స్‌ప్రెస్ న్యూ స్);: కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు రాజుకున్నది. వచ్చే నెల 5న ప్రియాంక గాంధీ సభకు ముందుగానే ఆ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్న జూపల్లి కృష్ణారావుకు చింతలపల్లి రూపంలో సెగ తగులుతున్నది. వచ్చే ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తున్న కాంగ్రెస్‌కు జూపల్లి, చింతలపల్లి విభేదాలు అలజడి సృష్టిస్తున్నది. జూపల్లి కృష్ణారావు, చింతలపల్లి జగదీశ్వర్‌రావుకు మొదటి నుంచీ ఒకరంటే ఒకరికి గిట్టదు. 2009, 2012 ఎన్నికల్లో ఒకరిపై ఒకరు పోటీ చేశారు. రెండు ఎన్నికల్లో చింతలపల్లి ఎన్నికలకు దూరంగా ఉండగా, బీఆర్ఎస్‌లో చేరి డీసీసీబీ చైర్మన్ పదవి దక్కకపోవడంతో కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ నుంచి అప్పటికే కాంగ్రెస్‌లో చేరిన చింతలపల్లికి తాజాగా అదే పార్టీలో చేరుతున్న జూపల్లికి మధ్య సయోధ్య కుదరడం లేదు. ఇద్దరూ కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీ చేయాలని భావిస్తుండటంతో ఇరు వర్గీయుల్లో ఉప్పు, నిప్పు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇద్దరు నేతల కొట్లాట కాంగ్రెస్‌కు తలనొప్పిగా మారింది. కాంగ్రెస్ సభకు ముందే ఈ ఇద్దరు నాయకుల మాటలు కాకరేపుతున్నాయి. జూపల్లికి టికెట్ దక్కుతుందనే హామీతో కాంగ్రెస్‌లో చేరుతున్నారన్న ప్రచారం జోరందుకున్నది. ఇటీవల జరిగిన సమావేశాల్లో పీసీసీ నేత మల్లురవి మాట్లాడుతూ సర్వే ప్రాతిపదికనే టికెట్ల కేటాయింపు అని స్పష్టం చేశారు. దీన్ని చింతలపల్లి సహా మాజీ మంత్రి నాగం వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటి వరకు పార్టీని నమ్ముకుంటే, మధ్యలో వచ్చిన నాయకులకు టికెట్ ఇస్తే సహించేది లేదని స్పష్టం చేస్తున్నారు. సర్వేల పేరుతో టికెట్ ఇవ్వకుంటే తమ దారి తాము చూసుకుంటామని సంకేతాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో జూపల్లికి ఆదిలోనే హంస పాదు ఎదురవ్వుతున్నది. రాష్ట్రంలో తన రాజకీయ ఉనికిని చాటుకుందామనుకుంటే సొంత నియోజకవర్గంలోనే మంటలు రేగడంతో ఆయన వర్గీయుల్లో నైరాశ్యం నెలకొంది.

# పాటిబండ్ల జోత్స్నకు హోప్ తియాలోజి యూనివర్సిటీచే గౌరవ డాక్టరేట్



హైదరాబాద్ జూలై 28 (ఎక్స్‌ప్రెస్ న్యూస్ );నిజామా బాద్ జిల్లాకు చెందినా ప్రముఖ సంఘ సేవకురాలు పాటిబండ్ల జోత్స్నహోప్ తియాలోజి యూనివర్సిటి వారిచే గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో జరిగిన గ్రాడియేట్స్ అవార్డుల కార్యక్రమం లో మాజి కేంద్ర మంత్రి,ఐడిసి చేర్మెన్ సముద్రాల వేణుగోపాలా చారి చేతుల మీదుగా ఈ అవార్డ్ను అందుకున్నారు. ఈ కార్యక్రమం లో హైదరాబాద్ అదనపు డిసిపి రామదాస్ తేజావత్, సంఘ సేవకురాలు కాకుమాను జ్యోతి ,రిటైర్డ్ ఏఎస్పి ఇ.ఆనంద్,కే.స్వామి, సిహెచ్ .రామకృష్ణ, జే.ఎన్.రాజెం దర్,ఎస్ ఎస్.సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# 2 వాటర్ ఏరోడ్రోమ్‌లు మరియు 9 హెలిపోర్ట్‌లతో సహా 74 విమానాశ్రయాలను కలుపుతూ 479 ప్రాంతీయ అనుసంధాన పథకం

న్యూఢిల్లీ, జులై 27:30. 06.2023 నాటికి, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) మొత్తం ప్రాంతీయ అనుసంధాన పథకం?ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఆర్సీఎస్?ఉడాన్) స్కీమ్ నిర్వహణ కోసం ఎంపిక చేసిన ఎయిర్‌లైన్ ఆపరేటర్‌లకు రీజినల్ ఎయిర్ కనెక్టివిటీ ఫండ్ ట్రస్ట్ (ఆర్‌సీఎఫ్టీ) నుండి రూ. 2729.11 కోట్లు విడుదలయ్యాయి.

ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఆర్సీఎస్ ఉడాన్) కింద నాలుగు రౌండ్ల బిడ్డింగ్ ఆధారంగా, 2 వాటర్ ఏరోడ్రోమ్‌లు మరియు 9 హెలిపోర్ట్‌లతో సహా 74 విమానాశ్రయాలను కలుపుతూ 479 మార్గాలు పనిచేస్తున్నాయి. 123 లక్షల మంది ప్రయాణికులు ఈ పథకం ద్వారా లబ్ది పొందారు.

వచ్చే ఐదేళ్లలో పౌర విమానయాన రంగం గణనీయంగా వృద్ధి చెందే అవకాశం ఉంది. వృద్ధికి సంబంధించిన కొన్ని రంగాలు క్రింది విధంగా ఉన్నాయి:

దేశంలోని 21 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 11 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు ఇప్పటికే ప్రారంభించబడ్డాయి. ఆరు విమానాశ్రయాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

ఇండస్ట్రీ అంచనాల ప్రకారం వచ్చే ఐదేళ్లలో భారతదేశంలో సంవత్సరానికి 1000 మంది పైలట్ల అవసరం ఉండవచ్చు. దేశంలో పైలట్ల లభ్యతను పెంచడానికి, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ విధానాన్ని సరళీకృతం చేసింది.

ఇండస్ట్రీ అంచనాల ప్రకారం, ప్రధాన దేశీయ విమానయాన సంస్థలు తమ విమానాలకు 900 కంటే ఎక్కువ జోడింపులను చేసే అవకాశం ఉంది.

పథకం యొక్క కరెన్సీ సమయంలో 1000 ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఉడాన్) మార్గాలను నిర్వహించాలని మరియు ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఉడాన్) విమానాల నిర్వహణ కోసం 2024 నాటికి దేశంలో 100 అన్‌సర్వ్ చేయని మరియు తక్కువ సేవలందించే విమానాశ్రయాలు/హెలిపోర్ట్‌లు/వాటర్ ఏరోడ్రోమ్‌లను పునరుద్ధరించడం/అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఉడాన్) అనేది కొనసాగుతున్న మార్కెట్ ఆధారిత పథకం. ఇక్కడ మరిన్ని గమ్యస్థానాలు/స్టేషన్‌లు మరియు మార్గాలను కవర్ చేయడానికి బిడ్డింగ్ రౌండ్‌లు ఎప్పటికప్పుడు నిర్వహించబడతాయి. నిర్దిష్ట మార్గాలలో డిమాండ్‌ను అంచనా వేయడం ఆధారంగా, ఆసక్తిగల విమానయాన సంస్థలు ఉడాన్ కింద బిడ్డింగ్ సమయంలో తమ ప్రతిపాదనలను సమర్పించాయి. ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఉడాన్) యొక్క అవార్డ్ రూట్‌లలో చేర్చబడిన మరియు ఉడే దేశ్కా ఆమ్ నాగరిక్(ఉడాన్) కార్యకలాపాలను ప్రారంభించడానికి అప్‌గ్రేడేషన్/డెవలప్‌మెంట్ అవసరమయ్యే విమానాశ్రయం, 'రివైవల్ ఆఫ్ అన్‌సర్వ్డ్ అండ్ అండర్‌సర్వ్డ్ ఎయిర్‌పోర్ట్స్' పథకం కింద అభివృద్ధి చేయబడింది.

లోక్‌సభలో గురువారం సభ్యులు అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వి.కె. సింగ్ (రిటైర్డ్) ఈ సమాచారాన్ని అందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరగాలి-జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్

నిజామాబాద్, జులై 27:ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్ చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మాటాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు ఎన్ని కాన్పులు జరుగుతున్నాయన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మాట్లాడుతూ? ప్రైవేట్ ఆస్పత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఎక్కువ కాన్పులు జరిగే విధంగా సిబ్బంది అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో ప్రజలకు వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హేమిమా, వైద్య సిబ్బంది ఉన్నారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి ముస్లిం సోదరుల పాలాభిషేకం

ఆదిలాబాద్, జులై 27:ఏజెన్సీ ప్రాంతంలో ఏళ్ల తరబడి గిరిజనులతో కలిసి మెలిసి జీవనం కొనసాగిస్తున్న మైనార్టీలు పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తెలంగాణ ప్రభుత్వం జైనూర్ మండల కేంద్రంలో మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల మంజూరు చేయడంతో మైనార్టీ కులపెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్థానిక మైనార్టీ ప్రజా ప్రతినిధులు, కుల పెద్దలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ



సందర్భగా జిల్లా కో ఆప్షన్ సభ్యుడు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సయ్యద్ ఆబ్బు తాలిబ్ మాట్లాడారు. మైనార్టీ పిల్లల చదువు కోసం ఏజెన్సీ ప్రాంతంలో అందుబాటులో పాఠశాలలు లేకపోవటంతో ముస్లిం పిల్లలు విద్యకు దూరమయ్యారని గుర్తు చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి జైనూర్ లో మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల మంజూరు చేయడం శుభపరిణామమని కొనియాడారు. పాఠశాల మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సీఎం కేసీఆర్, రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, స్థానిక ఎమ్మెల్యే ఆత్రం సక్కు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వానికి ఎళ్ల వేళలా రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చీర్లే లక్ష్మణ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఆఫ్రోజ్, సర్పంచులు ఆత్రం జాలిమ్, మెస్రం భూపతి, సవిత రాందాస్, సదర్ బియబాని పాజిల్, బీఆర్ఎస్ నాయకులు మెస్రం అంబాజీరావు, ఆత్రం శంకర్, ఆత్రం దత్తు, అబ్బూ, హైదర్, హైమధ్, కనక గంగారాం, అజ్జు లాలా, ఖయ్యాం తదితరులు పాల్గొన్నారు.

# టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా రిపీలింగ్ రెగ్యులేషన్స్, 2023 ని విడుదల చేసిన ట్రాయ్

న్యూఢిల్లీ, జులై 27: డయల్-అప్, లీజుకు తీసుకున్న ఇంటర్నెట్ యాక్సెస్ సర్వీస్ (420) సేవల నాణ్యత నియంత్రణకు సంబంధించి అమలులో ఉన్న ఇంటర్నెట్ యాక్సెస్ సర్వీస్,2001 (4 ఆఫ్ 2001) ను రద్దు చేస్తూ టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా రిపీలింగ్ రెగ్యులేషన్స్, 2023 (02 ఆఫ్ 2023) ను 2023 జూలై 25 న టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) జారీ చేసింది.

అధికారిక గెజిట్‌లో నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ట్రాయ్ ఉత్తర్వులు అమలులోకి వస్తాయి.

డయల్-అప్, లీజుకు తీసుకున్న సేవల నాణ్యతపై నియంత్రణ కోసం ట్రాయ్ 2001 డిసెంబర్ 10వ తేదీన లైన్ ఇంటర్నెట్ యాక్సెస్ సర్వీస్, 2001 (4 ఆఫ్ 2001) విడుదల చేసింది. ఈ నియంత్రణ నిబంధన అన్ని ప్రాథమిక సేవా ఆపరేటర్‌లు , ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్‌లకు వర్తిస్తుంది. బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ , విఎస్ ఎన్ఎల్ లకు నియంత్రణ వర్తించే విధంగా ట్రాయ్ నిర్ణయం తీసుకుంది.

వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందించేందుకు నెట్ వర్క్ అందిస్తున్న సంస్థ పాటించాల్సిన ప్రమాణాలు, సంస్థ పనితీరు, పనితీరు విశ్లేషణ, నిబంధనల్లో పొందుపరిచిన విధంగా సేవా సంస్థలు పనిచేసేలా చూసేందుకు లైన్ ఇంటర్నెట్ యాక్సెస్ సర్వీస్, 2001 జారీ అయ్యింది.

తక్కువ వేగంతో పనిచేసే ఇంటర్నెట్ సేవలు పొందడానికి డయల్ అప్ సేవ మాత్రమే అందుబాటులో ఉన్న సమయంలో ఈ నిబంధనలు జారీ అయ్యాయి. కాలక్రమేణా వైర్‌లైన్, వైర్‌లెస్ వ్యవస్థల ద్వారా టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు పనిచేయడం ప్రారంభించాయి. లీఆూఇ, ఈఖఉ, ఓఇ, 5ఉ మొదలైన సాంకేతికతలపై హై స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందించడానికి సంస్థలు చర్యలు తీరుకోవడం ప్రారంభించాయి. లీజుకు తీసుకున్న లైన్ యాక్సెస్ సేవలను ఏుఖ లైసెన్స్‌ని కలిగిన ఇంటర్నెట్ గేట్‌వే సర్వీస్ ప్రొవైడర్లు అందిస్తున్నారు. సర్వీస్ లెవల్ అగ్రిమెంట్ (ూఒం) ఆధారిత సేవగా ఈ సేవ అమలు జరుగుతోంది. . ూఒం ఆధారిత సేవ అయినందున నాణ్యతకు సంబంధించి కాంట్రాక్టు పక్షాల మధ్య ఒప్పందం కుదురుతుంది. అంగీకరించిన విధంగా తప్పనిసరిగా నాణ్యమైన సేవలు అందించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సేవల నాణ్యతకు సంబంధించి డయల్-అప్ ,లీజుకు తీసుకున్న లైన్ ఇంటర్నెట్ యాక్సెస్ సర్వీస్, 2001 అమలు చేయాల్సిన అవసరం ఉండదు.

పైన పేర్కొన్న అంశాలను పరిశీలించిన తర్వాత భారత టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా రద్దు నిబంధనలు, 2023 ముసాయిదాను 2023 ఏప్రిల్ 03న ట్రాయ్ జారీ చేసింది. 2023 ఏప్రిల్ 17 వరకు అభిప్రాయాలు అందించాలని సంబంధిత వర్గాలను ట్రాయ్ కోరింది. అన్ని వర్గాలు, సులభతరం వ్యాపార నిర్వహణ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా రద్దు నిబంధనలు, 2001 (4 ఆఫ్ 2001)ను రద్దు చేయాలని అథారిటీ నిర్ణయించింది. దీనికి సంబంధించి జారీ అయిన టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా రిపీలింగ్ రెగ్యులేషన్స్, 2023 (02 ఆఫ్ 2023) అధికారిక గెజిట్‌లో ప్రచురితమైన వెంటనే అమలు లోకి వస్తుంది. .

# ఇల్లు కూలిన బాధితులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో టార్పాలిన్ల అందజేత

నల్గొండ, జులై 27:మండలంలో గత పది రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు ఇల్లు కూలిన బాధితులకు రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంతో పాటు, మండలంలోని పొడిచేడు గ్రామంలో ఇల్లు కూలిన 10మంది బాధితులకు టార్పాలిన్లను రెడ్ క్రాస్ సంస్థ జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు వర్షాకాలంలో రెడ్ క్రాస్ సంస్థ అందిస్తున్న టార్పాలిన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ సీనియర్ సభ్యులు ఎస్ ఎన్ చారి, కాగితాల నర్సిరెడ్డి, మోత్కూర్ శాఖ సభ్యులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మంగేష్, ముప్ప వెంకట్ రెడ్డి, బుస్స రవి, యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు బీసు మచ్చగిరి, పొడిచేడు సర్పంచ్ మధు, తదితరులున్నారు.

# కార్వార్ తీరంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ పరిశోధన నౌకలో 8 మంది శాస్త్రవేత్తలు సహా 36 మంది సిబ్బందిని రక్షించిన భారత తీర రక్షణ దళం

న్యూఢిల్లీ, జులై 27:ఈ నెల 27న, అరేబియా సముద్రంలో, కర్ణాటకలోని కార్వార్ తీరంలో 'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ'కి (ఎన్ఐవో) చెందిన ఆర్వీ సింధు సాధన అనే పరిశోధన నౌక ఇంజిన్ విఫలమైంది. ఆ సమయంలో ఆ నౌక భూమి నుంచి 20 నాటికల్ మైళ్ల దూరంలో ఉంది. నౌకలోని సిబ్బంది సాయం కోసం అభ్యర్థన సంకేతాలు పంపారు. ఆ సంకేతాలు అందుకున్న భారత తీర రక్షణ దళం, నౌక చికుక్కున్న 8 మంది శాస్త్రవేత్తలు సహా 36 మంది సిబ్బందిని రక్షించింది.

ఐఎన్‌వో ఒక అత్యాధునిక పరిశోధన నౌక. చాలా విలువైన పరికరాలు, సమాచారం అందులో ఉన్నాయి. కాబట్టి పరిస్థితి క్లిష్టంగా మారింది. అంతేకాదు, పర్యావరణపరంగా కార్వార్ తీరప్రాంతం సున్నితంగా ఉంటుంది. పరిశోధన నౌక మునిగిపోతే పర్యావరణ సంబంధ ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. చమురు భారీగా బయటకు రావడం, సహజ సముద్ర పరిస్థితులను నాశనం చేసే ప్రమాదానికి అవకాశం ఉంది.

సంకేతాలు అందుకున్న వెంటనే, భారతీయ తీర రక్షణ దళం తక్షణం స్పందించింది. నైపుణ్యం గల బృందంతో కూడిన అత్యంత అధునాతన నౌకను ఆ ప్రాంతానికి పంపింది. పర్యావరణ వ్యవస్థను రక్షించడానికి, నౌక గాలికి కొట్టుకుపోకుండా ఆపే చర్యలు చేపట్టింది.

వాతావరణ పరిస్థితులు కఠినంగా ఉన్నా, ఓడ పరిమాణం భారీగా ఉన్నప్పటికీ, భారతీయ తీర రక్షణ దళం ఆ పరిశోధన నౌకను గోవా తీరానికి సురక్షితంగా చేర్చింది. ఎన్ఐవో నౌకలోని సిబ్బంది, శాస్త్రవేత్తలు సురక్షితంగా ఉన్నా




ఆహ్వానం

ప్రతిభా ప్రచురణలు (ఖమ్మం) &
తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ
నిర్వహణలో



' ఇప్పపూలు '
(గిరిజన సంచార తెగల కథలు)
పరివర్ధిత ముద్రణ

ఆవిష్కరణ

ఆవిష్కర్త : డా. గుమ్మడి అనూరాధ
అధ్యక్షత : డా. ఎస్. రఘు
ముఖ్య అతిధి : నిఖిలేశ్వర్
గ్రంథ పరిచయం : డా. అమ్మంగి వేణుగోపాల్
విశిష్ట అతిధి : డా. మామిడి హరికృష్ణ
ఆత్మీయ అతిధులు : అంగళకుర్తి విద్యాసాగర్,IAS
ఆచార్య సూర్యాధనంజయ్
ప్రజా కవి జయరాజు

సంపాదకుల స్పందన : జీవన్

తేది : గురువారం 3, ఆగస్ట్ 2023, సాయంత్రం 6 గం.లకు
వేదిక : రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్, హైదరాబాద్


# సాహిత్య అకాడమీ చేపట్టే వివిధ సాహిత్య కార్యక్రమాల ద్వారా ప్రాంతీయ భాషలు, మాండలికాలను ప్రోత్సహించనున్న కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ

న్యూఢిల్లీ, జులై 27:కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ సాహిత్య అకాడమీ ద్వారా , ఈశాన్య రాష్ట్రాలలోని మిజో, ఆఓ,గరో, చక్మా, రభ,కర్బి, హమర్, లెప్చ, ఖాసి, తంగ్ఖుల్, మిస్సింగ్, తెనిడియ, కొక్బొరొక్, జైంతియా తదితర గిరిజన భాషలను

ప్రోత్సహించేందుకు సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందుకు సంబంధించి సాఇత్య అకాడమీ ప్రాంతీయ మాండలికాలు, భాషలలో ప్రాచీన సాహిత్యం , మధ్యయుగ సాహిత్యం, గుర్తింపు పొందని భాషల సాహిత్యంలోవిశేష కృషి చేసిన వారిని భాషా సమ్మాన్ ద్వారా ప్రోత్సహిస్తోంది.

దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో సాహిత్య ప్రేమికులను చేరేందుకు గ్రామలోక్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ప్రపంచ మూలవాసుల దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న అఖిల భారత గిరిజన రచయితల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

ఈశాన్య ప్రాంత మౌఖిక సాహిత్య కేంద్ర(ఎన్ఇసిఓఎల్) అగర్తలలో ఏర్పాటైంది. దీని ద్వారా ప్రాంతీయ భాషలను ప్రోత్సహించడంతోపాటు, ఇందుకు సంబంధించిన ప్రచురణలను తీసుకురావడం జరుగుతుంది.

ప్రాంతీయ భాషల నుంచి పుస్తకాలను ఇంగ్లీషులోకి అనువాదం చేయడం వల్ల ఇవి, ఇతర భాషలలోకి అనువదింపబడి, ఇతర భాషల ప్రజలలోకి వెళ్లడానికి అవకాశం ఉంటుంది. ఆ రకంగా ఎవరికీ తెలియని ఇలాంటి భాషలు ఇతర కమ్యూనిటీలకు తెలియడానికి వీలు కలుగుతుంది.

2014లో మౌఖిక, గిరిజన సాహిత్య కేంద్రాన్ని ఢిల్లీలో ఏర్పాటు చేశారు. దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలకు ఈ మౌఖిక, గిరిజన సాహిత్యాన్ని అందుబాటులోకి తేవడానికి, ఈ సంప్రదాయాన్ని పరిరక్షించడానికి దీనిని నెలకొల్పారు.

లోక: ఎన్నో గొంతుకలు పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో , గిరిజన, జానపద కళలు,సంస్కృతిని పరిరక్షించడానికి ప్రసంగాలు, ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. వార్షిక అక్షర ఉత్సవం నిర్వహిస్తారు.

గిరిజన సాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు అఖిల భారత గిరిజన రచయితల సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా రచయితల రచనలు , అనువాదాలను ప్రచురించి వాటిని ప్రదర్శనకు పెట్టడంతోపాటు దేశవ్యాప్తంగా అమ్మకానికి ఉంచుతున్నారు.

దీనికితోడు విద్యా మంత్రిత్వశాఖ, జాతీయ విద్యా విధానం 2020 కింద అన్ని భారతీయ భాషలను, ప్రాంతీయ భాషలను ప్రోత్సహిస్తున్నది. ఈ విధానం కింద వీలున్న చోట కనీసం 5 వ తరగతి వరకు ఇంకా వీలైతే 8 వతరగతి వరకు ప్రాంతీయ భాషలలో బోధించాలని

సూచిస్తున్నది. ఈ సమాచారాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ఈరోజు రాజ్యసభకు తెలిపారు.

# డాక్టర్ రాయారావు సూర్య ప్రకాశ్ రావుకు సినారె పురస్కారం

ప్రముఖ కవి, రచయిత, విమర్శకుడు, అనువాదకుడు, దర్పణం సాహిత్య వేదిక అధ్యక్షులు డా. రాయారావు సూర్యప్రకాశ్ రావుకు 2023 సంవత్సరానికి సినారె పురస్కారాన్ని అందజేయనున్నట్టు మహాకవి సినారె కళాపీఠం ప్రకటించింది. జడ్చర్లలో ఈ నెల 30 వ తేదీన జరిగే ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును బహూకరించనున్నట్టు కళాపీఠం అధ్యక్షులు మల్లెకేడి రాములు, సమన్వయకర్త డా. పోరెడ్డి రంగయ్య తెలిపారు.

సాహిత్యరంగంలో విశేష కృషి చేస్తున్న డా. సూర్యప్రకాశ్ రావు 2021లో 'వ్యాస గవాక్షం' అనే వ్యాస సంపుటిని, 2022లో 'వెలుగు-వెన్నెల' అనే మరో వ్యాస సంపుటిని వెలువరించారు. 'అమ్మంగి వేణుగోపాల్ రచనలు- సమగ్ర పరిశీలన' అనే పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథాన్ని 2016లో ప్రచురించారు. 'విపంచి' వ్యాసాల సంకలనానికి, 'భావదర్పణం' కవితల సంకలనానికి సంపాదకుడిగా ఆయా గ్రంథాలను వెలువరించారు. 'బాలమంజీర' బాలల పత్రికతో పాటు 'సమన్వయి', 'ధ్వని', 'సాహితి' తదితర సంచికలకు సంపాదకుడిగా వ్యవహరించారు.

ఆకాశవాణిలో క్యాజువల్ న్యూస్ రీడర్ గా రేడియో శ్రోతలకు డా. సూర్యప్రకాశ్ రావు కంఠం సుపరిచితం. ప్రధానమంత్రి 'మన్ కీ బాత్'తో పాటు పలువురు ప్రముఖుల కీలక ప్రసంగాలను ఆయన తెలుగులోకి అనువదిస్తున్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం బి. ఏ. జర్నలిజం కోర్సు మెటీరియల్ ను సూర్యప్రకాశ్ రావు తెలుగులోకి అనువదించారు. ఎనిమిదో తరగతి విలువల విద్య పాఠ్యగ్రంథాన్ని తెలుగు అకాడమీ కోసం ఇంగ్లీషులోకి అనువదించారు. పాఠ్యప్రణాళికాచట్రాన్ని, నూతన విద్యా విధానాన్ని ఎస్.సి.ఇ.ఆర్.టి. కోసం తెలుగులోకి తెచ్చారు. మైసూరులోని ఎన్.సి.ఇ.ఆర్.టి. ప్రాంతీయ విద్యాకళాశాల రూపొందించిన ప్రయోగాల కరదీపిక రచయితల్లో ఒకరిగా సైన్సు ప్రయోగాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. సర్వశిక్షా అభియాన్ రూపొందించిన 'ప్రాథమికోన్నత స్థాయి గణిత బోధన వ్యూహాలు', 'ఉపాధ్యాయ నిబద్ధత, వృత్తిపరమైన అభివృద్ధి', 'విద్యా వాలంటీర్ల శిక్షణ కరదీపిక', 'పాఠశాల సముదాయాలు-కార్యచరణ ప్రణాళిక' తదితర గ్రంథాల రచనలో భాగస్వామి అయ్యారు. సాహిత్య విమర్శ, సంస్కృతి, అకడమిక్ అంశాలు, ఆర్థిక శాస్త్రం, విద్యారంగం, సమకాలీన అంశాలపై వివిధ పత్రికలు, మ్యాగజైన్ల కోసం వందల సంఖ్యలో వ్యాసాలు రాయడంతో పాటు కవితలను, కథలను రాశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారిగా, 'సంపూర్ణ విద్యాదర్శిని' జిల్లా సమన్వయకర్తగా పని చేశారు. నూతనంగా ఏర్పడ్డ మెదక్ జిల్లాలో విలీన విద్య, సమాజ సమీకరణ, మీడియా జిల్లా సమన్వయకర్తగా పనిచేశారు.

సంగారెడ్డిలోని తారాకళాశాలలో బీఎస్సీ చేసిన డా. రాయారావు సూర్యప్రకాశ్ రావు తెలుగు సాహిత్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎమ్మే చేయడంతో పాటు అదే విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బీఈడీ పట్టా పొందారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో సైకాలజీలో ఎమ్మెస్సీ చదివారు. అదే విశ్వవిద్యాలయంలో పబ్లిక్ రిలేషన్స్ కోర్సు పూర్తి చేసి, ఉత్తమ విద్యార్థిగా స్వర్ణ పతకం పొందారు. హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో నటనలో పీజీ డిప్లొమా చేశారు. యూజీసీ-నెట్, ఏపీసెట్ అర్హత పరీక్షల్లోనూ ఉత్తీర్ణత సాధించారు.

విద్యాభ్యాస కాలంలో ఉత్తమ విద్యార్థిగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తెలుగు విజ్ఞాన పారితోషికం పొందారు సూర్యప్రకాశ్ రావు. కళాశాల స్థాయిలో ఉన్నప్పుడే 'కన్యాశుల్కం' నాటక శత వార్షికోత్సవాల సందర్భంగా జరిగిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో బహుమతి పొందారు. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్‌లో డాక్టర్ టి సుబ్బరామి రెడ్డి స్వర్ణ పతకం స్వీకరించారు. ప్రజాసంబంధాల రంగంలో ఉత్తమ విద్యార్థిగా పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా నుండి పురస్కారం పొందారు. నిజామాబాదు జిల్లా ఎడపల్లి శ్రీరామమఠం వారి రామదాసి రాజారాం మహారాజ్ స్మారక రాష్ట్ర స్థాయి సాహిత్య పురస్కారాన్ని 2019 లో స్వీకరించారు. వాసా ఫౌండేషన్- నేటినిజం సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి కవితల పోటీల్లో బహుమతి పొందారు. అక్షర కౌముది సంస్థ 2020లో కాళోజీ స్మారక పురస్కారాన్ని అందజేసింది. ఆయన రచించిన వ్యాసాల సంపుటి 'వ్యాస గవాక్షం' ఉత్తమ గ్రంథంగా 2022 లో అంగలకుదిటి సుందరాచారి ఛారిటీస్ సంస్థ వారి పురస్కారం పొందింది.

వివిధ సాహిత్య సంస్థల వ్యవస్థాపనలోనూ నిర్వహణలోనూ డా. సూర్యప్రకాశ్ రావు కీలక పాత్ర పోషిస్తున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక తదితర సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడిగా నవ కవులకు దిశానిర్దేశం చేస్తున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారిగా, 'సంపూర్ణ విద్యాదర్శిని' జిల్లా సమన్వయకర్తగా సూర్యప్రకాశ్ రావు పని చేశారు. నూతనంగా ఏర్పడ్డ మెదక్ జిల్లాలో విలీన విద్య, సమాజ సమీకరణ, మీడియా జిల్లా సమన్వయకర్తగా కొద్దికాలం క్రితం వరకు పనిచేశారు. తిరువనంతపురం, జైపూర్ తదితర ప్రాంతాల్లో జరిగిన జాతీయ స్థాయి విద్యాసదస్సుల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారు. కేరళలో విద్యావిధాన పరిశీలనకు వెళ్ళిన రాష్ట్ర ప్రతినిధి బృంద సభ్యుడిగా రాష్ట్రంలో లర్నింగ్ ఎన్ హాన్స్ మెంట్ ప్రోగ్రామ్ అమలుకు వలు కీలక ప్రతిపాదనలు అందించారు. విలీన విద్య, సమాజ సమీకరణ రంగాలలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా రాష్ట్ర స్థాయిలోనూ విద్యారంగానికి సేవలందిస్తున్నారు.


ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర గవర్నర్ యన్.డి.తివారి నుండి గోల్డ్ మెడల్ అందుకుంటూ...


ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నుండి పురస్కారం అందుకుంటూ..


రాష్ట్రమంత్రి నిరంజన్ రెడ్డి నుండి ప్రశంసాపత్రం అందుకుంటూ..



తెలంగాణ రచయితల సంఘం నిర్వహించిన సభలో ప్రసంగిస్తూ..

# వివిధ హైకోర్టుల్లో 71,000కుపైగా పెండింగ్‌లో కేసులు

న్యూఢిల్లీ జూలై 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: దేశంలోని న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులు పేరుకుపోతున్నాయి. వివిధ హైకోర్టుల్లో 71,000కుపైగా కేసులు 30 ఏండ్లకుపైగా పెండింగ్‌లో ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో వెల్లడించింది. మరోవైపు డిస్ట్రిక్ట్, సబార్డినేట్ కోర్టుల్లో 1.01 లక్షల కేసులు మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపింది. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు. కోర్టుల్లో మొత్తం పెండింగ్ కేసుల సంఖ్య ఐదు కోట్ల మార్క్‌ను దాటినట్టు తెలిపారు. సుప్రీంకోర్టులో జూలై 1 నాటికి 69,766 కేసులు పెండింగ్‌లో ఉన్నట్టు మంత్రి వెల్లడించారు. హైకోర్టుల్లో 60,62,953 కేసులు, డిస్ట్రిక్ట్, సబార్డినేట్ కోర్టుల్లో 4,41,35,357 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కేసులు పేరుకుపోవడానికి కేవలం న్యాయమూర్తుల కొరత ఒక్కటే కారణం కాదని పేర్కొన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కేసుల్లో సంక్లిష్టత, బార్, దర్యాప్తు సంస్థలు, సాక్షులు, కక్షిదారులు తదితర భాగస్వామ్యపక్షాల సహకారం వంటి అంశాలు కూడా కేసుల పెండింగ్‌కు కారణమని వివరించారు.

# ఈడిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ జూలై 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ).: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం పరిగణలోకి తీసుకుంది. శుక్రవారం జరిగిన విచారణలో మహిళను విచారణ కోసం ఈడీ కార్యాలయానికి పిలిపించవచ్చా లేదా అన్న అంశాన్ని పరిశీలిస్తామని స్పష్టం చేసింది. మహిళను ఈడీ కార్యాలయానికి పిలిపించి విచారించడాన్ని సవాల్ చేస్తూ కవిత సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ సంజయ్ కిషన్ కౌర్ ధర్మాసనం.. కవిత పిటిషన్‌ను పరిగణలోకి తీసుకుంది. కవిత పిటిషన్‌పై ఆరు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి న్యాయస్థానం ఆదేశించింది. ఆ తర్వాత రెండు వారాల్లో రిజోయిండర్ దాఖలు చేయాలని కవితకు సూచించారు. కాగా కవిత తరఫున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్ (ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. అలాగే విచారణకు హాజరైన తెలంగాణ అదనపు అడ్వకేట్ జనరల్ జే రామచందర్ రావు తదితరులు హాజరయ్యారు.

# “అల్ఫోర్స్” నరేందర్ రెడ్డికి డా॥ ఎ.పి.జె అబ్దుల్ కలాం అవార్డు



కరీంనగర్, జులై 27: (నేటినిజం ప్రతినిధి): విద్యార్థులకు ప్రారంభం నుండే పోటీతత్వాన్ని పెంపొందించాలి. అత్యుత్తమ విద్యావిధానాల ద్వారా నాణ్యతమైన విద్యను అందించడంచే సమాజానికి చేయూతనిచ్చిన వారవుతాం. తద్వారా సమాజ అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పాటు అందించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. పశ్చిమ బెంగాల్ లోని డార్జిలింగ్లో ప్రముఖ సంస్థ అయిన హిమాక్షర రాష్ట్రీయ సాహిత్య పరిషత్ నిర్వహించిన 15వ అంతర్జాతీయ సదస్సులో డా. ఇషార్ గుణేష్, అధ్యక్షులు, డా. వర్ష, ప్రధాన కార్యదర్శి, ఇతర ప్రతినిధుల చేతులమీదుగా "డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం అత్యుత్తమ డైరెక్టర్ అవార్డు" పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ డార్జిలింగ్ నుండి న్యూస్టుడే వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 33 సం?లుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు విద్యారంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నదన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని అందుకు నిదర్శనం ప్రతి సం? ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయిలో నిర్వహించబడే ఐ.ఐ.టి, ఐ.ఐ.యం మరియు నీట్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలను సాధించడం. విద్యార్థులకు సమాజంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. భారతదేశంలో గుర్తింపు పొందిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు విషయ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తున్నామని మరియు ఇతర సంస్థలకు ధీటుగా విద్యను అందించడంలో ముందంజలో ఉండడంద్వారా సంస్థ వారు ప్రముఖుల సమక్షంలో జాతీయ స్థాయిలో కృషికి గుర్తింపుగా ఈ అవార్డును పొందడం చాలా గర్వించదగ్గ విషయమని మరియు ఈ విజయ పరంపరను కొనసాగించడానికై ఆహర్నిషలు కృషి చేస్తూ విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు, వెన్నంటూంటూ సహకరిస్తున్న తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు ఈ అవార్డును అంకితం చేస్తున్నానని అన్నారు. 33 సంలుగా నిర్విరామ కృషితో ప్రశంసనీయమైన గుర్తింపు పొంది విద్యారంగానికి గొప్ప మకుటుంలా నిలుస్తున్నదని మరియు భవిష్యత్లో సమాజానికి మరింత అంకితభావంతో విశేషంగా కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి నిర్వచనంగా ఉంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. డా? వి. నరేందర్ రెడ్డి కి అవార్డు రావడం పట్ల వివిధ విద్యాసంస్థల యజమాన్యాలు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్లో మరిన్ని అత్యుత్తమ అవార్డులను కైవసం చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో చరిత్రను తిరగరాయాలని పేర్కొన్నారు.

# సహాయక చర్యలపై మంత్రి సత్యవతి రాథోడ్ నిరంతర పర్యవేక్షణ

-బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తాం...
-వరద బీభత్సం చాలా బాధాకరం...
- వరద ప్రభావ ప్రాంతాల పరిశీలన....
- కొండాయి ,మల్యాల ,దొడ్ల వరద బాధితులను,ఖీఇఊ చైర్మన్ వై సతీష్ రెడ్డి తో కలిసి పరామర్శించిన ములుగు జడ్పీ చైరపర్సన్ బడే నాగ జ్యోతి....
-సహాయక చర్యలను దగ్గరుండి అధికారులతో కలిసి పర్యవేక్షించిన జడ్పీ చైర్ పర్సన్....



ములుగు , జులై 27: (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లాలో జరిగే వరద బీభత్సాన్ని ములుగు ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ములుగు జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు .ఈరోజు ఆమె కొండాయి గ్రామానికి వెళ్లే మార్గంలో వంతెన తెగిపోయిన మల్యాల దొడ్ల గ్రామాల ప్రజలను అదేవిధంగా

వరదలో గల్లంతైన వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు, గతంలో ఇటువంటి పరిస్థితులను ఈ గ్రామాల ప్రజలు ఎన్నడూ చూడలేదని ఈ వరద బీభత్సం చాలా బాధాకరమని ఈ వరదల మూలంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందేలా ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తామని, యుద్ధపాతిపదికన చర్యలు చేపట్టి ఇక్కడ జనజీవనం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. దొడ్ల గ్రామాన్ని స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలిసి పూర్తిగా తిరిగి వరద నష్టాన్ని పరిశీలించారు. అధికారులకు త్వంగా నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వాన్ని పంపాలని విద్య ప్రతిదిన చర్యలు చేపట్టాలని సూచించారు

**IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL-CUM-XII ADDL CHIEF JUDGE: C.C.C AT SECUNDERABAD**
**O.P.NO 713 of 2022**
Between;
Mr. Somu Hari Babu ...Petitioner
AND
L. Venkatapathi Rao & Another …Respondents.
To.
1. L. Venkatapathi Rao
S/o.L. Ramachandraiah,
Aged About: Major
Occ: Owner-cum-Driver,
R/o. H.No. 19-92/2
Plot No.21,
G-Block Colony,
Dr. A.S. Rao Nagar, ECIL,
Medchal Malkajgiri,
Hyderabad,
Telangana-500 062.
**NOTICE**
Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compe nsation for Rs.**20,00,000/-** and the same is posted for your appea rance on **1-08-2023.**
You are advised to appear on **1-08-2023** at 10.30 a.m. before the said court either in per son or through an Advocate failing which, the case will be decided exparte.
( BY THE ORDER OF THE COURT )
**M/s. BANDI KALAVATHI REDDY**
**(TS/1917/2012)**
**GODUGU KRISHNA**
Advocates
# H.No.3-12-126/1/405,
P.S. Residency,
P.S. Colony,
Ramanthapur,
Amberpet,
Hyderabad-13.
7675975689
9959858035

# నూతన విద్యా విధానం భారతదేశాన్ని ప్రపంచ విజ్ఞాన కేంద్రంగా రూపుదిద్దుతుంది..
## కేంద్రీయ విద్యాలయ సంఘటన్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ మంజునాథ్

న్యూఢిల్లీ, జులై 27:దేశ సంస్కృతిని పరిరక్షించే విధంగా 5 విధానాలతో జాతీయ విద్యా విధానం-2020 కింద విద్యా బోధన జరుగుతున్నదని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ డి.మంజునాథ్ తెలిపారు. విద్యా విధానం అమలులోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హైదరాబాద్‌లోని పికెట్‌లోని కెవి స్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ మంజునాథ్ మాట్లాడారు. దేశంలో అన్ని వర్గాలకు చెందిన వారికి నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో ఎన్ఇపి- 2020ని 2020 జూలై 29న కేంద్రం అమల్లోకి తెచ్చిందన్నారు. ః ఎన్ఇపి వల్ల దేశ విద్యా వ్యవస్థలో భారీ మార్పులు వస్తాయి. భారతదేశాన్ని ప్రపంచ విజ్ఞాన కేంద్రంగా రూపుదిద్దడానికి ఎన్ఇపి అవకాశం కలిగిస్తుంది. పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు అన్ని స్థాయిలలో సంస్కరణలు అమలు జరపడానికి విద్యా విధానం వీలు కల్పిస్తుంది'' అని ఆయన తెలిపారు. ''పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వృత్తి విద్యలో శిక్షణ ఇవ్వడానికి జాతీయ విద్యా విధానం ద్వారా కృషి జరుగుతుంది. ఉపాధ్యాయులను జవాబుదారీగా చేస్తుంది. దీనివల్ల వృత్తి విద్యా ప్రమాణాలు పెరుగుతాయి" అని డాక్టర్ మంజునాథ్ తెలిపారు.

కెవి సంఘటన్ అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలను డాక్టర్ మంజునాథ్ వివరించారు. దీనిలో భాగంగా విద్యా మంత్రిత్వ శాఖ విద్యాంజలి కార్యక్రమం అమలు చేస్తున్నదని అన్నారు. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో సామాజిక, ప్రైవేటు రంగం సహకారంతో పాఠశాలలను బలోపేతం చేయడానికి కార్యక్రమం అమలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ, వాలంటీర్లు తమకు నచ్చిన పాఠశాలను ఎంపిక చేసుకుని వారి విజ్ఞానం, నైపుణ్యాలను పంచుకుంటారని ఆయన వివరించారు. ఆస్తులు/వస్తువు/పరికరాల రూపంలో తమ వంతు సహకారం అందిస్తారని ఆయన చెప్పారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమగ్ర పురోగతి కోసం 'నిష్ఠ' కార్యక్రమాన్ని విద్యా మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న సమగ్ర శిక్ష కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్నామని డాక్టర్ మంజునాథ్ తెలిపారు. జాతీయ విద్యా విధానం కింద ఈ కార్యక్రమం అమలు జరుగుతుందన్నారు.

ఎన్ఐఓఎస్ ప్రాంతీయ డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం -2020 అమలు చేయడానికి ఎన్ఐఓఎస్ అమలు చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన అభ్యాసకులకు అవసరమైన ప్రత్యేకమైనసౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. సాంకేతికతను ఉపయోగించి బధిర అభ్యాసకులకు సంకేత భాషలో అభ్యాస వనరులను అందుబాటులోకి తేవడానికి ప్రణాళిక రూపొందించామని ఆయన చెప్పారు. సంకేత భాషలో మొత్తం 906 వీడియోలు అభివృద్ధి చేశామన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ (ఎన్ఐఓఎస్ ) అత్యాధునిక సాంకేతికత వినియోగించి బ్లెండెడ్ లెర్నింగ్ ద్వారా వర్చువల్ ఓపెన్ స్కూల్‌ను ప్రారంభించింది. వర్చువల్ ఓపెన్ స్కూల్ కోసం నమోదు చేసుకోవడానికి ఇష్టపడే అభ్యాసకులు ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకోవచ్చని ఆయన కోరారు.

జాతీయ విద్యా విధానం -2020ని అమలు చేయడంలో తమ సంస్థలు తీసుకుంటున్న కార్యక్రమాలను ఇగ్నో ప్రాంతీయ డైరెక్టర్ ఎ డాక్టర్ రమేష్, సీబీఎస్ఈ నగర కమిషనర్ సునీతా రావు వివరించారు. . 'మూడేళ్ల జాతీయ విద్యా విధానం- 2020' అనే అంశంపై కేవీ పికెట్ పాఠశాల రూపొందించిన విభిన్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. కార్యక్రమ ంలో కేవీ పికెట్, కేవీ బేగంపేట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ములుగు మండల జడ్పీటిసి సకినాల భవాని మరియు బాదం ప్రవీణ్....

ములుగు , జులై 27: (నేటినిజం ప్రతినిధి): భారీ వర్షాల కారణంగా ములుగు మండలం పాల్ సాబ్ పల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ నీట మునగగా వారిని జిల్లా అధికారులు ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహానికి తరలించి పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.... ఈరోజు ములుగు మండల జడ్పీటిసి సకినాల భవాని, ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ములుగు జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ్ రామ్ నాయక్, ఏటూరు నాగారం ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, మల్లంపల్లి ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ మరియు అధికారులతో కలిసి పునరావాస కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.... అనంతరం వారికి స్వయంగా భోజనం వడ్డించి అనంతరం వారితో కలిసి భోజనం చేస్తూ బాధితుల యోగ, క్షేమాలను అడిగి తెలుసుకున్నారు... వారికి ప్రభుత్వం నుండి కావలసిన వరద సా యన్ని అందిస్తామని హామీ ఇచ్చారు....

అధికారులతో కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ శాశ్వతంగా వారికి న్యాయం జరిగేలా గౌరవ మంత్రి సత్యవతి రాథోడ్ గారికి తెలిపి సమస్యకు తగు పరిష్కారాన్ని చూపిస్తామని వరద


విశాలాక్షి సాహిత్య మాస పత్రిక
మక్కెన రామసుబ్బయ్య ఫౌండేషన్ - విజయవాడ
సంయుక్త ఆధ్వర్యంలో కథల పోటీ
తెలుగు కథ ఔన్నత్యాన్ని చాటి చెబుతూ విలువలకు ప్రతీకగా నిలిచే తెలుగు కథలను ఆహ్వానిస్తున్నాము. సహృదయ తెలుగు కథకులందరికీ మా స్వాగతం.
బహుమతుల వివరాలు
ప్రథమ బహుమతి రూ. 6000/-
ద్వితీయ బహుమతి రూ. 5000/-
తృతీయ బహుమతి రూ. 4000/-
ప్రత్యేక బహుమతులు రూ. 7000/- (ఒక్కో కథకు రూ. 1000/-లు చొప్పున 7 కథలకు)
- కొత్త కథ కావాలి, పాత కథలు, తిరిగి వచ్చినవి వద్దు
- డిటిపిలో 4 పేజీలు, చేతివ్రాతలో 7 పేజీలు మించరాదు
- రచనలు నేరుగా క్రింది చిరునామాకు పంపాలి మెయిల్, వాట్సప్‌లకు అనుమతి లేదు
- హామీ పత్రంలోనే మీ వివరాలు రాయాలి. కథ మీద రాయకండి.
- ఒకరు ఒక కథ మాత్రమే పంపాలి.
- విశాలాక్షి ద్విదశాబ్ది ఉత్సవాల్లో విజేతలకు బహుమతులతో పాటు జ్ఞాపికలతో సత్కారం
- మరింత సమాచారం కోసం సం॥ 800 856 2742 వాట్సప్ మెసేజ్ మాత్రమే.
కథలు చేరవలసిన చివరి తేది 19-08-2023
రచనలు పంపవలసిన చిరునామా
VISALAKSHI MASA PATHRIKA
D.No. 27-5-487, Padmavathi Nagar,
Balaji Nagar Ext,Nellore - 524002.
Cell : 800 856 2742

# ఉప్పల్‌లో బార్బెక్యూ నేషన్ అవుట్‌లెట్ ప్రారంభం



హైదరాబాద్, జులై 27:భారతదేశంలోని ప్రముఖ క్యాజువల్ డైనింగ్ చైన్‌లలో ఒకటైన బార్బెక్యూ నేషన్ 'లైవ్-ఆన్-ది-టేబుల్' గ్రిల్ కాన్సెప్ట్‌కు మార్గదర్శి అయిన బార్బెక్యూ శుక్రవారం ఉప్పల్‌లోని డీఎస్ఎల్ మాల్‌లో కొత్త అవుట్‌లెట్‌ను ప్రారంభించింది. 4956 చదరపు అడుగుల విస్తీర్ణంలో శక్తివంతమైన, అధునాతన ఇంటీరియర్స్‌తో ప్రారంభించారు. ఈ సందర్భంగా బార్బెక్యూ నేషన్ హాస్పిటాలిటీ లిమిటెడ్ చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మన్సూర్ మెమన్ మాట్లాడుతూ బార్బెక్యూ నేషన్‌లోని ఈట్-ఆల్-యు-కెన్ బఫే శాకాహారం, మాంసాహార స్ప్రెడ్‌లలో అనేక రకాల వంటకాలను అందిస్తుందన్నారు. స్టార్టర్స్ కోసం, మాంసాహారులు తవా మటన్, గుర్దా మసాలా, పెరి-పెరి గ్రిల్డ్ చికెన్, హాట్ గార్లిక్ గ్రిల్డ్ రొయ్యలు, తందూరి టాంగ్డీ, మటన్ సీక్ కబాబ్, కోస్టల్ బార్బెక్యూ ఫిష్ వంటి మటన్ రుచికరమైన వంటకాలు కలవన్నారు. బాబ్, కార్న్ ఆన్ కబాబ్, హనీ సెసేమ్ సిన్నమోన్ పైనాపిల్, ఇతర వాటిలో మాంసాహారుల కోసం ప్రధాన కోర్సు విభాగంలో చికెన్ దమ్ బిర్యానీ, మటన్ రోగన్ జోష్, బటర్ చికెన్ మసాలా ఉన్నాయన్నారు. శాకాహారులు పనీర్ బటర్ మసాలా, మేథీ మటర్ మలై, దాల్-ఈ-దమ్, వెజ్ దమ్ బిర్యానీలను తినవచ్చని తెలిపారు. లైవ్ కౌంటర్లు మటన్ చాప్, భునా తవా మటన్, చాక్లెట్ పూరీ, కీమా పావ్, చికెన్ సీక్ వంటి వివిధ రకాల నాన్-వెజ్/వెజ్ కలవన్నారు. డెజర్ట్ విభాగంలో చాక్లెట్ బ్రౌనీ, రెడ్ వెల్వెట్ పేస్ట్రీలు, అంగూరి గులాబ్ జామూన్, కేసరి ఫిర్నీ మరిన్ని ఉన్నాయన్నారు. కుల్ఫీలు ఎంతో రుచికరంగా ఉంటాయన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com